# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 30, జూన్ 2023 16 పేజీలు




10లో...

పోడు పట్టాల పంపిణీకి

## సర్వం సిద్ధం

- నేడు ఇద్దరు మంత్రుల చేతుల మీదుగా లబ్దిదారులకు పట్టాలు అందజేత
- జిల్లాలో 50,595 మంది రైతులకు పట్టాలు
- 1,51,195 ఎకరాలకు పట్టాలు సిద్ధం
- పాల్వంచ సుగుణ గార్డెన్ వేదికగా పట్టాలు అందజేత
- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్



2 లో..

## మాట తప్పిన.. ఇరిగేషన్

పేదల పొట్టలు కొట్టిన ఇంజనీర్లు

సీతారామ లిఫ్ట్ భూసేకరణలో నయవంచన

జూన్ చివరికి నీళ్ళేవి సామీ




అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఈ జూన్ చివరికల్లా భూసేకరణ పెండింగ్ పరిహారం చెల్లిస్తామని.,ఇరిగేషన్ ఇంజనీర్లు చెప్పిన మాటలు నీటిమూటల య్యాయి. ఆ కుటుంబాలు పెట్టుకున్న గంపెడాశలు గంగపాలయ్యాయి. పెద్దసార్లు చెప్పిన గడువు ముగిసింది కానీ.,చివరికి నయవంచన అని తేలిపోయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆశయానికి వీళ్ళు తూట్లు పొడిచారు. ప్రతిష్ఠాకరమైన ఈ ఎత్తిపోతల విషయంలో ఎక్కడా లోపాలు రాకూడదని, ఏ ఒక్క నిరుపేదా ఇబ్బంది పడకూడదని.,ఆయన ఒకటికి పదిసార్లు డిపార్ట్‌మెంట్‌ని హెచ్చరిస్తూనే ఉన్నారు. కానీ జరగకూడనిది జరుగుతున్నది. తిరుమలకుంట గ్రామ పరిసరాల్లోని కొందరు నిరుపేద గిరిజనుల సాగు భూములను



ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల

## ఘాతుకం

- ఉపసర్పంచ్, టీచర్‌తో సహా మరో 14 మంది కిడ్నాప్
- ఉపసర్పంచ్ గంగా, టీచర్‌ను హత్య చేసిన మావోయిస్టులు
- ప్రజా కోర్టు నిర్వహించి మిగిలిన వారిని బేషరతుగా విడుదల
- ఆందోళనలో గ్రామస్తులు
- పోలీసు కొరియర్‌గా వ్యవహరిస్తున్న నేపథ్యంలో సంఘటన

చర్ల, ప్రభాతవార్త :

ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు మరో మారు పోలీసు ఇన్‌ఫార్మర్‌ల నెపంతో ఆదివాసీలపై విరుచుకుపడ్డారు. పోలీసు ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తూ మావోయిస్టుల సమాచారాలను చేరవేస్తూ మావోయిస్టుల ఉనికి ఇబ్బంది కలిగే విధంగా ప్రవర్తిస్తున్నారనే కారణంతో సుక్మా జిల్లా, బూర్కాపాల్ పంచాయతీ పరిధిలోని తాడిమెట్ల గ్రామం చెందిన ఉపసర్పంచ్, ఉపాధ్యాయుడు మరో 14 మందిని గత 10 రోజుల క్రితం మావోయిస్టులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో అలజడి నెలకొంది. తాడిమెట్ల గ్రామ ఉపసర్పంచ్ మడివి గంగా, టీచర్ దూద్ కవాసీ సుక్కా పోలీసు ఇన్‌ఫార్మర్‌గా

2లో...



2 లో..

## పెండింగ్ ప్రాజెక్టులపై.. చర్చకు రెడీ

దమ్ము, ధైర్యం ఉంటే బీఆర్ఎస్ పాలకులు రావాలి

ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిరండి

సీఎల్పి నేత భట్టి విక్రమార్క

ప్రభాతవార్త, కూసుమంచి

పెండింగ్ ప్రాజెక్టుపై చర్చకు తాము రెడీ అని, దమ్ము, ధైర్యం ఉంటే బీఆర్ఎస్ పాలకులు చర్చకు రావాలని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. గురువారం కూసుమంచిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో ఇందిర, రాజీవ్ సాగర్ ప్రాజెక్టు పనులు 80శాతం పూర్తయ్యాయని,

## అధికారులకు సంజీవని బాధితుల.. గోడు పట్టదా?



ఆంజనేయులు, బాధితుడు

- సంజీవని బిల్డింగ్ నుంచి తీసుకెళ్లిన రికార్డులు ఎక్కడున్నాయ్...
- బాధితులకు భరోసా లేదా.?
- సంజీవని యజమాని జాడ దొరకదా..?
- అధికారుల సమక్షంలో సీజింగ్ ఆర్డర్‌ను అతిక్రమించిన వారు ఎవరు
- న్యాయం జరగకపోతే ఆందోళన చేయక తప్పదంటున్న బాధితులు

10లో...

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 29 – ప్రభాతవార్త:

ఒకటి కాదు రెండు కాదు సుమారు పదిహేనేళ్ల తర్వాత 'సంజీవని' తాళం పగులగొట్టి దర్జాగా నిర్మాణాలు చేసుకుంటున్న వ్యక్తిపై అధికారులు ఎలాంటి యాక్షన్ తీసుకోకపోవడంతో బాధితులు గగ్గోలు పెడుతున్నారు. తమ గోడు అధికారులకు పట్టదా అంటూ ప్రశ్నిస్తున్నారు. సపంజీవని బిల్డింగ్‌లో చిట్టీలకు సంబంధించిన రికార్డులు అన్ని ఎవరు తీసుకెళ్లారు... అసలు ఆ రికార్డులు ఎక్కడున్నాయ్.. ఎవరైనా భద్ర పర్చారా లేదా.. సదరు మోసగాడి దగ్గర నుంచి డబ్బులు




# మాట తప్పిన ఇరిగేషన్

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ప్రాజెక్ట్ అవసరాలకోసం సేకరించి.,వారికి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా దగా చేసిందీ నీటిపారుదల విభాగం. 2013-జాతీయ భూసేకరణ చట్ట నిబంధనలకు అనుగుణంగానే సమస్త ప్రక్రియను పూర్తిచేసి, ఆ భూములను అధికారికంగా తీసుకున్నట్లు ప్రకటించి, పహణీల్లోనుంచి ఈ రికార్డు హక్కుల్ని కూడా తొలగించిపారేశారు. వీళ్ళకిప్పుడు భూమీ లేదు.,పరిహారమూ లేదు. ఇంతకన్నా అమానవీయం మరొకటి ఉంటుందా అనేది నాగరిక సమాజం ఒక్కసారి ఆలోచించాలి. వాళ్ళకి రైతుబంధు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది.

### రూ.96లక్షల టోకెన్ ఏ గంగలో కలిసిందో ?

భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఇరిగేషన్ విభాగంమీద తిరుమలకుంట గ్రామానికి చెందిన తెల్లం.లక్ష్ముడు అనే పేద గిరిజనుడు వ్యయ ప్రయాశలకోర్చి తెలంగాణా హైకోర్టుని ఆశ్రయించిన విషయాన్ని అనేకమార్లు చెప్పడం జరిగింది. రిట్ పిటిషన్ నెంబర్లు : 12750/2021.,26746/2022 ల ద్వారా తనకు న్యాయం చేయాలని అర్థించాడు. తనకు గల 1.20 ఎకరాల భూమిని కాస్తా సీతారామాలిఫ్ట్ ఇరిగేషన్ పథకం కింద అధికారికంగా సేకరించి, పహణీల్లోనుంచి తన హక్కుల్ని కూడా తొలగించి చివరికి తనకు పరిహారం ఇవ్వకుండా ఏడిపిస్తున్నారని లక్ష్ముడు న్యాయస్థానానికి విన్నవించుకున్నాడు. దీనికి పాల్వంచ స్పెషల్ డిప్యుటీ కలెక్టర్ వారు హైకోర్టుకే లిఖితపూర్వక సమాధానం కూడా సమర్పించారు. ఆర్సినెంబర్:ఎ5/423/2019 తేది: 17.08.2019 ద్వారా కొత్తగూడెం అసిస్టెంట్ పేఅండ్ అక్కౌంట్స్ కార్యాలయ టోకెన్ నెంబర్: 2250453990 తేది: 21.03.2022 తో రూ.95లక్షల55వేల420 లు రైతులకు పరిహారంగా చెలి ్లంచేందుకు సిద్ధంగా ఉన్నాయని నమ్మబలికారు. సాక్షాత్తూ కోర్టునే బురిడీ కొట్టించారు. ఇంతవరకూ ఈ టోకెన్ కి అతీగతీ లేదు. ఏ గంగలో కలిసిందో తెలియదు. అసలు ఇస్తారో ఇవ్వరోకూడా ఇంజనీర్లు చెప్పడంలేదు. ఇరిగేషన్ విభాగం నోరు-కళ్ళు-చెవులు-మూసుకుని తనకేమీ తెలియనట్లు నటిస్తున్నది. మరి పేదవాడు ఏమైపోవాలి. వీరిని ఆదుకునే దిక్కేలేదా. ఆసుపాక మొదలుకుని రెడ్డిగూడెం దాకా గరిష్ఠంగా రూ.6కోట్ల భూపరిహారపు చెల్లింపులు పెండింగ్లో ఉన్నాయి.

### తుమ్మల సమక్షంలో జరిగిన దానికి ఫలితమేది ?

ఇదే ఏడాది ఫిబ్రవరి 26 సాయంత్రం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇరిగేషన్ అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి, సీతారామలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రగతిపై సమీక్ష జరిపారు. ఇరిగేషన్ ఉన్నతాధికారులతో కూడా ఆయన ఫోన్లో మాట్లాడారు. "జూన్ నెల చివరికల్లా-అంటే ఈరోజే ఆఖరి రోజన్నమాట" చాలా వరకూ పరిస్థితులను చక్కదిద్దుతామని తుమ్మలకు ఇంజనీర్లు హామీ ఇచ్చారు. ఈ వార్త ఆనాడు అనేక పత్రికలు ఛానళ్ళలో ప్రముఖంగా వెలువడింది. సత్తుపల్లి-అశ్వారావుపేట మండలాల్లో భూసేకరణ సమస్యల వల్ల పనులు ఆలస్యమవుతున్నాయనేది ఈ సమీక్షలో ధృవపడింది. ఆ సమస్యల పరిష్కారానికి అవసరమైన కార్యాచరణను ఇంజనీరింగ్ విభాగం తలకెత్తుకుని "జూన్ నెలని" డెడ్లైన్ గా పెట్టుకున్న మాట నిజం కాదా. మరి ఈ గడువు ఈరోజుతో ముగిసి పోయింది. అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట-ఆసుపాక గ్రామాల మధ్యన ఆగిపోయిన నష్టపరిహార చెల్లింపుల ఊసేలేదే. అసలు ఇస్తారా ఇలానే కాలయాపన చేసి చివరికి మొండి చేయి చూపిస్తారా అనేది కూడా సందేహంగానే ఉన్నదని బాధితులు వాపోతున్నారు. ఇందులో ఇంకో ట్విస్ట్ ఏమంటే యాతాలకుంట పెండింగ్ బిల్లులను ప్రభుత్వం చెల్లించేసింది. వాళ్ళూ హైకోర్టులో వ్యాజ్యాలు వేసి స్టేలు తెచ్చుకున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ముందుకు సాగకుండా అడ్డుకున్నారు. ఐతే ఈ సమీక్ష తరువాత ఓనాడు ముఖ్యమంత్రి కెసిఆర్ ఖమ్మం జిల్లాకు వచ్చినప్పుడు.,ఈ విషయాన్ని తుమ్మల నాగేశ్వరరావు, సిఎం చెవిలో వేయగా ఈ యాతాలకుంటకు నిధుల వరద పెల్లుబికి, ఇక్కడి రైతుల సమస్య తీరింది. మరి అశ్వారావుపేట మండలంలోని బాధితులను ఎవరాదుకుంటారు ? ఈ పరిహారం చెల్లించకపోతే ఎత్తిపోతల పనులను బాధితులు ముందుకు సాగనీయరు. అందుకనే కాలువల తవ్వకాలు మూలనపడ్డాయి. ఓ కీలక ఇరిగేషన్ అధికారి వద్ద దీనిపై ప్రస్తావిస్తే ఆయన ఇచ్చిన సమాధానం ఏంటో తెలుసా ? "మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష సందర్భంగా ఈ పరిహారానికి సంబంధించి హడావిడి చేశారు. ఇప్పుడు ఈ 11,12 ప్యాకేజీలను పట్టించుకునే నాధుడే లేడు" ఇదీ ఆ అధికారి పెదవి విరుపు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ ఇక ఎలా ముందుకు వెళుతుందో ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ఓ పక్క సీతమ్మసాగర్ (దుమ్ముగూడెం వద్ద) పనులకే క్లియరెన్స్ నేటికీ పెండింగ్ ఉందంటున్నారు. గోదావరి వద్ద లిఫ్ట్ పాయింట్ మొదలు-సత్తుపల్లి ట్రంక్ దాకా మధ్యలో ఉన్న సమస్త ఇన్ఫ్రాస్ట్రక్చర్ లకు సంబంధించిన అంగుళం అంగుళం సమస్య ప్రభాతవార్త వద్ద ఉన్నది. అవన్నీ సీరియల్గా వెల్లడించడం జరుగుతుంది. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు శ్రద్ధ చేసి, పరిహారం ఇచ్చేలా చూడాలి. లేదా రెవెన్యూ రికార్డులనుంచి తొలగింపబడిన వారి హక్కుల్ని పునరుద్ధరించడమైనా జరగాలి. లేకపోతే ఆ పేద గిరిజనుల ఉసురు తగులుతుంది. ఇప్పటికే దాదాపు నాలుగేళ్ళవుతున్నది ఒక్కసారి ఆలోచించండి.

# ఛత్తీస్గఢ్లో మావోయిస్టుల ఘాతుకం

(మొదటి పేజీ తరువాయి..)

వ్యవహరిస్తున్నారని వారిని, అనేక పర్యాయాలు హెచ్చరించినా వారి ప్రవర్తనలో రాలేదనే నెపంతో దారుణహత్య చేశారు. వీరి హత్య అనంతరం సమీప గ్రామ ప్రజలను పిలిపించి ప్రజాకోర్టు నిర్వహించి మావోయిస్టుల బంధీలో ఉన్న 14 మందిని సురక్షితంగా విడుదల చేశారు. గత 10 రోజులుగా మావోయిస్టు బందిలో ఉన్న తాటిమెట్ల ఉపసర్పంచ్, టీచర్ మరో 14 మంది మావోయిస్టు చెరలో ఉండడంతో అలజడి నెలకొంది. తాడిమెట్ల గ్రామానికి చెందిన 16 మందిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయి మిగిలిన 14 మంది తమ సొంత గ్రామానికి చేరుకున్నారు. వీరిద్దరి హత్య ఉద్దాంతం తాటిమెట్ల గ్రామంతో పాటు చుట్టూ పక్కల గ్రామాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈ వార్త దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. మావోయిస్టుల బందీలో 14 మంది గిరిజనులు క్షేమంగా ఇళ్లకు చేరుకోవడంతో కుటుంబసభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో ఛత్తీస్గఢ్ దక్షణ భత్కర్ డివిజనల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగినట్లు తెలిసింది.

# భద్రాద్రి రామయ్య దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదానం, గోశాల నిర్వహణకు భారీ విరాళం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమం, గోశాల నిర్వహణకు రూ.3లక్షల విరాళాన్ని వరంగల్ వాస్తవ్యులు పాలకుర్తి విజయలక్ష్మి, నారాయణ, అతని కుమారుడు వంశీకృష్ణ చేతులమీదుగా దేవస్థాన అధికారులకు అందజేశారు. గురువారం ఏకాదశి సందర్భంగా శ్రీస్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన వీరు దర్శనాంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనాన్ని అందజేశారు. ఆలయ అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

# పెండింగ్ ప్రాజెక్టులపై చర్చకు రెడీ

(మొదటి పేజీ తరువాయి..)

పదేండ్లు కావొస్తున్నా మిగతా 20శాతం పనులు బీఆర్ఎస్ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. రూ.1500 కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్టు పూర్తయి నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందేదన్నారు. కానీ ప్రాజెక్టు రీ డిజైన్ పేరుతో 25 వేల కోట్ల రూపాయలకు పెంచి పది సంవత్సరాలు కావస్తున్నా ఒక్క ఎకరానికి కూడా చుక్క నీరు ఇవ్వని బీఆర్ఎస్ వైఫల్యంపై చర్చకు తాను సిద్ధమన్నారు. ఈ అంశంపై మాట్లాడడానికి దమ్ము, ధైర్యం ఉంటే బీఆర్ఎస్ పాలకులు చర్చకు రావాలని సవాల్ విసిరారు.

ఖమ్మం జిల్లాలో ఉన్న ఇందిర, రాజీవ్ సాగర్ మాత్రమే కాదు ఆదిలాబాద్లో ఉన్న కొమరం భీం, ఆదిలాబాద్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేసిన 63 చెరువుల నుంచి పంట పొలాలకు సాగునీరు వెళ్లడానికి కాలువలు తవ్వకుండా దున్నపోతుల్లాగా చూస్తున్నారా అని అన్నారు. ప్రాణహితను చంపేసి కాళేశ్వరం ప్రాజెక్టు తీసుకొచ్చి ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా అని ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్రెడ్డి జలయజ్ఞంలో ప్రారంభించిన సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా బీఆర్ఎస్ సర్కారు నిర్లక్ష్యం చేస్తోందన్నారు.

అభివృద్ధి అంటే కాంగ్రెస్ హయాంలో వేసిన రోడ్ల మధ్యన డివైడర్లు కట్టి, కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేసి, కలర్లు వేస్తే అభివృద్ధి అవుతుందా అని అన్నారు. అభివృద్ధి అంటే నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టు కట్టాలని, స్పాంజ్ ఐరన్ కంపెనీలు తీసుకురావాలన్నారు. సింగరేణి సంస్థ ద్వారా లక్షల మందికి ఉపాధి కల్పించాలన్నారు. కొత్త పవర్ ప్రాజెక్టు సంస్థలు తీసుకురావాలన్నారు. ఇండ్లు లేని వారికి ఇండ్లు, కొలువులు, విద్య, వైద్యం, ఉద్యోగాలు లేని యువతకు స్వయం ఉపాధి ద్వారా రుణాలు ఇచ్చి వారి జీవన ప్రమాణాలు పెంచడం నిజమైన అభివృద్ధి అని తెలిపారు.

ఖమ్మం జిల్లాకు బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏంటని ప్రశ్నించారు. పదేండ్ల పరిపాలనలో ఒకన ఇరిగేషన్ ప్రజెక్టు పూర్తి చేశారా, కొత్త పరిశ్రమలు తీసుకొచ్చారా, కొత్త కొలువులు ఇచ్చారా అని అన్నారు.

పాలేరు నియోజకవర్గ ప్రజల ఓట్లను కాంట్రాక్టుల కోసం స్థానిక ఎమ్మెల్లే కందాళ ఉపేందర్రెడ్డి కేసీఆర్ వద్ద అమ్మేశారన్నారు. కాంగ్రెస్ నుంచి టీఆర్ఎస్లోకి వెళ్లిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వెళితే మొగోడిలాగా ఉండేదన్నారు.

గతంలో పాలేరు నుంచి శాసనసభ్యులుగా గెలిచిన సంభాని చంద్రశేఖర్, రామ్రెడ్డి వెంకటరెడ్డి లాంటి నేతలు ఏనాడూ ప్రజల ఓట్లను కందాళ ఉపేందర్రెడ్డి లాగా అమ్ముకోలేదన్నారు. వారు పాలేరుకు నాగార్జునసాగర్ జలాలు తీసుకొచ్చేలా చేశారన్నారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇప్పించారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఇక్కడి ప్రజలు తలెత్తుకునేలా పని చేశారని, కానీ కందాళ ఉపేందర్రెడ్డి కాంట్రాక్టుల కోసం కేసీఆర్ కాళ్ల వద్ద మోకరిల్లిన ప్రజాద్రోహి అని విమర్శించారు.

కందాళ ఉపేందర్రెడ్డి.. పోలీసులను అడ్డం పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై కేసులు పెట్టిస్తావా అని అన్నారు. నాలుగు నెలలు ఆగితే నిన్ను నీ పార్టీని పాలేరు ప్రజలు బంగాళాఖాతంలో పడేస్తారన్నారు. ప్రజలతో రాళ్లు వేయించుకునే దుస్థితి తెచ్చుకున్నందుకు కందాళ ఉపేందర్రెడ్డి సిగ్గుపడాల్సింది పోయి అధికారం ఉందని పోలీసులతో కేసులు పెట్టిస్తావా అని ప్రశ్నించారు.

కూసుమంచి పాదయాత్ర వేదిక నుంచి ఏసీపీని హెచ్చరిస్తున్నా.. ఇది ప్రజాస్వామ్య రాష్ట్రం, పోలీస్ రాజ్యం కాదన్నారు. ఏసీపీ ఎక్కడి నుంచి వచ్చారో తెలుసుని, మిమ్మల్ని ఎవరు తీసుకొచ్చారో కూడా తెలుసన్నారు. ఏసీపీ పోలీస్ మాన్యువల్ ప్రకారం పనిచేయకుండా సంఘ విద్రోహ శక్తులను అరెస్టు చేసినట్లు అర్ధరాత్రి మండల కాంగ్రెస్ నాయకుల ఇంటికి ఎలా వెళ్తావని ప్రశ్నించారు. మీలాంటి పోలీసుల గురించి చిట్టా రాస్తున్నామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చట్ట ప్రకారంగా చర్యలుంటాయని స్పష్టం చేశారు.

పోలీస్ వ్యవస్థ రాజకీయ వ్యవస్థ అయితే ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదమని మీలాంటి పోలీసుల గురించి ఇటీవల సీఎం కేసీఆర్కు లేఖ రాశానన్నారు. అధికార మదం తలకెక్కితే ఆ మదాన్ని దించడానికి ఆదిలాబాద్ నుంచి కదం తొక్కుతూ పీపుల్స్ మార్చ్ ఖమ్మం వరకు వస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడండని పాలేరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఓటుకు విలువ ఇచ్చే వారిని ఎన్నుకోవాలన్నారు.

తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకురావాలని ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జులై 2న ఖమ్మంలో నిర్వహించే జనగర్జన సభకు ముఖ్య అతిధిగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరవుతున్నారన్నారు. ఇదే సభలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేరిక ఉంటుందన్నారు. ఈ సభను విజయవంతం చేయడానికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు.

# జూలై 2న జరగబోయే జన గర్జన సభకు కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలిరావాలి

-ఎమ్మెల్యే పొదెం వీరయ్య

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



జూలై 2 తేదీన సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా ఖమ్మం వేదికగా జరగబోయే జన గర్జన సభకు ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ . హాజరవుతున్నారని, ఈ వేదికపైనే రాహుల్ గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్రెడ్డి తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని, కళ్ళు నెత్తికెక్కిన కేసీఆర్కు బుద్ధి చెప్పి, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి ఖమ్మం వేదికగా జూలై రెండవ తారీఖున జరగబోయే భారీ బహిరంగ సభకు లక్షలాది సంఖ్యలో భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుంచి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అడుగు కదలాలని, ఆ అడుగుల శబ్దానికి బిఆర్ఎస్ నాయకులకు గుండెల్లో వణుకు పుట్టాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# సాయిచంద్ మరణం బహుజనులకు తీరని నష్టం



కార్పొరేషన్, ప్రభాతవార్త :
రాతి బొమ్మలోన కొలువైన శివుడా నీకు... అంటూ తెలంగాణా ఉద్యమంలో గానం చేసి బహుజన వర్గాల గొంతుకును ప్రపంచానికి పరిచయం చేసిన సాయిచంద్ మరణం తీరనిదని బిసి, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, ప్రజాసంఘాల ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ కె.వి.కృష్ణారావు అన్నారు. గురువారం సంఘం కార్యాలయంలో సాయిచంద్ మృతికి సంతాపసభ నిర్వహించారు, సాయిచంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు అర్పించారు . ఉద్యమంలో కలిసి పనిచేసిన సమయంలో జరిగిన ఉదంతాలను డాక్టర్ కృష్ణారావు గుర్తు చేసుకున్నారు. సాయిచంద్ బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించటం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సాయిచంద్ మరణం తెలంగాణా రాష్ట్రానికి, ముఖ్యంగా బహుజనులకు తీరని లోటన్నారు. ఉద్యమ సమయంలో ఆటా పాటా, ధూందాం , కళారూపాల ద్వారా అన్ని వర్గాల ప్రజలను చైతన్యపరిచిన గాయకుడు, కళాకా రుడు సాయిచంద్ అన్నారు. ఉద్యమ సమయంలో అనేక ప్రదర్శనలను దగ్గరుంచి చూశానన్నారు. రాష్ట్రం వచ్చిన తరువాత కళారూపాలతో పున:నిర్మాణంలో కూడా తన వంతు పాత్రను చక్కగా పోషించాడన్నారు. ఆయన మరణం బహుజన సమాజానికి ఎప్పటికి తీరనిలోటేనని డాక్టర్ కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గుంటేటి వీరభద్రయ్య, వల్లపు సోమరాజ్ సుదర్శన్, గొట్టిముక్కల శ్రీను, దాసరి శ్రీనివాస్, కామా ప్రభాకర్, గుమ్మడి రామకృష్ణ, చింతపల్లి వెంకటేశ్వర్లు,గాదరి బాబు, పడగాల నాగేశ్వరరావు, వీరబాబు, వినుకొండ నరసింహారావు,ప్రణయ్ పాల్గొన్నారు.

## జనగర్జన సభను జయప్రదం చేద్దాం



బోనకల్ ప్రభాతవార్త:
మండల కేంద్రంలో గురువారం మండల కాంగ్రెస్ నాయకులు, పొంగులేటి శ్రీనన్న సైన్యం ముఖ్యనాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. సిఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి నుంచి మొదలై ఖమ్మం జిల్లా వరకు మండుటెండను సైతం లెక్కచేయకుండా 1300 కిలోమీటర్లు నడిచి జూలై రెండవ తేదీన ముగింపు సభతో పాటు అదే రోజు ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఆయన అనుచర గణాన్ని జూలై రెండవ తేదీన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకునెందుకు సిద్ధమయ్యారు. ఈ రెండూ కలిసి ఏర్పాటు చేయనున్న జనగర్జన సభకు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరులు, అభిమానులూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసేందుకు మండల నాయకులూ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా ఇరువురు నేతలు కలిసి భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం ఐకమత్యంతో కలిసి ముందుకు నడవనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, కర్నాటి రామ కోటేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అనుచరులు మందాడపు తిరుమలరావు, భూక్యా సైదా నాయక్, ఉమ్మనేని కృష్ణ, చిలక వెంకటేశ్వర్లు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిని అడ్డుకున్న కాంగ్రెస్ నేతలు

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :
భువనగిరి నియోజకవర్గం భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో తుమ్మలచెరువు నుండి గుట్టుచప్పుడు కాకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న వారిని పిల్లాయిపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారు. వెంటనే పోచంపల్లి తహసిల్దార్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. బక్రీద్ పండుగ సందర్భంగా సెలవులో ఉండడంతో తరువాత వచ్చు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకుంటానని తహసిల్దార్ హామీ ఇచ్చారని తెలిపారు. గ్రామపంచాయతీకి, స్థానిక ప్రజాప్రతినిధులకు, అధికారులు ఎవరికి తెలియకుండా యద్దేశ్యగా చెరువు నుండి మట్టిని తరలించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు మట్టిని ఎవరు ఎక్కడికి తరలిస్తున్నారని పూర్తి సమాచారం తెలవాలని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వారి వెనుక ఎవరున్నారు ఎందుకు ఇంత యద్దేశ్యగా చెరువు నుండి మట్టిని తరలిస్తున్నారని వారి వివరాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పడాల సతీష్‌చారి, భీమ్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, కళ్ళెం రాఘవరెడ్డి, నందు, కంజర్ల గణేష్, బాలు, సురేష్, కాసుల జ్ఞానేశ్వర్, శ్రీనివాస్, అందెల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి చంద్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

వలిగొండ ప్రభాతవార్త:
సాయిచంద్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు అని స్థానిక బిఆర్ఎస్ నాయకులు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరు కెరటమై పోరాడిన వ్యక్తి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చందు అకాల మరణంతో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమ్మె లింగస్వామి, ఐటిపాముల ప్రభాకర్, ఎడవెలిన శాంతికుమార్, శ్రీరాముల నాగరాజు, కొండూరు వెంకటేశం, సోమనబోయిన సతీష్, పబ్బు వెంకటరమణ, ఈతప నరసింహ పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో బక్రీద్, ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు



భువనగిరి ప్రభాతవార్త:
బక్రీద్ పండుగను ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలో నూతనంగా కేటాయించిన ఈద్గా ప్రాంతంలో ముస్లింలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమిష్టి ప్రయోజనం కోసం వ్యక్తిగత స్వార్థాన్ని విడిచి త్యాగాలకు సిద్ధపడినప్పుడే సమాజ హితం జరుగుతుందని త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగని అన్నారు. భక్తి త్యాగం కరుణ విశ్వాసం అనే గొప్ప గుణాలను పెంపొందిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సకల మత విశ్వాసాలను, సాంప్రదాయాలను గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన కొనసాగుతుందని తెలిపారు. శాంతియుతంగా అన్ని వర్గాల ప్రజలు జీవించే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర పాలన జరుగుతుందని, మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పండుగ అని ముస్లింలకు కీలకమైన పండుగల్లో ఒకటని అన్నారు. పేద ధనిక తారతమ్యం లేకుండా ప్రతిఒక్కరు కలిసి జరుపుకోవడమే బక్రీద్ ముఖ్యఉద్దేశమని, సీఎం కేసీఆర్ పాలనలో హిందూ, ముస్లింలు ఐక్యత గంగా జామున తహజీబ్‌ని తలపిస్తుందని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఎల్లవేళలా ముస్లిం మైనార్టీల సంక్షేమం కోరుకునే వ్యక్తి, ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిరు. ఈ కార్యక్రమంలో డిసిపి రాజేష్ చంద్ర, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, ఎడ్ల రాజేందర్‌రెడ్డి, ఎనబోయిన ఆంజనేయులు, చింతల కృష్ణయ్య, కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రమోద్ కుమార్, న్ బ్బరై జహంగీర్లు ప్రార్ధన జరిపారు.

# నేరాలు-దారుణాలు

## తొలి ఏకాశి అందరి జీవితాలలో వెలుగులు నింపాలి



సత్తుపల్లి, జూన్ 29, ప్రభాతవార్త:
హిందూ సాంప్రదాయంలో మొట్ట మొదటి పండుగ తొలి ఏకాశి పండుగ అని, ఈ పండుగ అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆకాంక్షించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొలి ఏకాశి సందర్భంగా గురువారం పేలాల పిండి ప్రసాదాన్ని అందరికీ పంచి పెట్టి తొలిఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ యొక్క శిష్టతను తె లిపారు. జన్మనిచ్చిన పూర్వీకులను ఈ రోజు గుర్తు చేసుకుంటూ పితృ దేవతలకు ఎంతో ఇష్టమైన పేలాల పిండి ప్రసాదాన్ని అందరికీ అందించి గుర్తు చేసుకునే పండుగ తొలి ఏకాశి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్లు, మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, కో ఆప్షన్ సభ్యులు ఆయూబ్‌పాషా, పర్వతనేని రవి, తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## సాయి చంద్ మృతి తెలంగాణ రాష్ట్రానికే తీరని లోటు





సత్తుపల్లి, జూన్ 29, ప్రభాతవార్త:
చిన్న వయస్సులోనే మృతి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ వి. సాయి చంద్ అకాల మరణం తెలంగాణ రాష్ట్రానికే తీరని లోటని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాయి చంద్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తన ఆటా, పాటా, మాటలతో తెలంగాణ ఉద్యమాన్ని పదునెక్కించిన తెలంగాణ ఉద్యమ గాయకుడు, మిత్రుడు సాయి చంద్ మృతి చెందారని వార్త నమ్మలేక పోతున్నానని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఒక గొప్ప గొంతుకను కోల్పోయిందని, ఉద్యమంలో యువకుడుగా, గాయకుడిగా, పునర్ నిర్మాణంలో సైతం సాయిది విస్మరించలేని పాత్ర అని, సాయి చంద్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ఇవ్వాలని ఎమ్మెల్యే సండ్ర కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్లు, మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, కో ఆప్షన్ సభ్యులు ఆయూబ్‌పాషా, పర్వతనేని రవి, తదితర ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

## మంత్రి జగదీష్‌రెడ్డిని సన్మానించిన భాస్కర్‌రెడ్డి

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త ::
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డిని బాహుపేట కాలనీ చైర్మన్ పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి సన్మానించారు నార్మల్ మదర్‌డైరీ ప్రధాన కార్యాలయం హయత్ నగర్ నందు పలు ప్రారంభోత్సవాలకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన మంత్రిని పెద్దిరెడ్డి భాస్కర్‌రెడ్డి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు అందిస్తున్న రూ.4ల ప్రోత్సాహక డబ్బులను విడుదల చేయాలని మంత్రిని కోరినట్లు భాస్కర్‌రెడ్డి తెలియజేశారు.




# అన్ని హామీలు నెరవేర్చాం

**-సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం మాదే**
**-జాప్యం పట్ల మాపై తప్పుడు ఆరోపణలు**
**-టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకట్రావు**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29:
సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ఎప్పుడు వచ్చినా హ్యాట్రిక్ విజయ మాదేనని. సింగరేణి కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చామని తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) రాష్ట్ర అధ్యక్షులు బి. వెంకట్రావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా పీవీకాలనీలోని జయశంకర్ సార్ భవనం టీబీజీకేఎస్ కార్యాలయం నందు ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కొంత మంది పసలేని కార్మిక సంఘాల నాయకులు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల జాప్యానికి టీబీజీకేఎస్ కారణం అంటూ ఆదారం లేని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా సింగరేణి కార్మికుల శ్రేయస్సు. సంస్థ అభివృద్ధి లక్ష్యమని ముఖ్యమంత్రి కేసీఆర్ దిశానిర్ధేశంతో సింగరేణి సంస్థలో అద్భుతమైన విజయాలు సాధించామని, యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రత్యేక చొవతో కార్మికులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చామని అన్నారు.



వచ్చే నెలలో బదిలీ కార్మికులకు జనరల్ మజ్దూర్ పదోన్నతులు వస్తాయని అన్నారు. ప్రతి సంవత్సరూ.259 కోట్లతో 126 సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ లో సింగరేణి కార్మికులకు వారి కుటుంబ సభ్యులకు వైద్యం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే కారుణ్య నియమాకాల పేరిట 15,256 మందికి ఉద్యోగాలు, ఇంటర్నల్ నోటీఫికేషన్ ద్వారా 3490 మందికి, ఎక్స్ టర్నల్ద్వారా 4207 మందికి ఉద్యోగాలు ఇప్పించామని అన్నారు. ప్రధానంగా 11685 మంది బదిలీ వర్కర్స్ ను జనరల్ మజ్దూర్గా రెగ్యూలైజేషన్ చేపించిన ఘనత తమ యూనియన్దే అన్నారు. ఈ సమావేశంలో ఏరియా ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్రావు, దేవ వెంకటేశం, అబ్దుల్రవూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజి, మునిగల రమేష్బాబు, వర్మ, సీహెచ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పక్వాడ్

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29:



సింగరేణి కాలరీస్ కంపెనీ మణుగూరు ఏరియా ఆధ్వర్యంలో గురువారం స్థానిక జీఎం ఆఫీస్ ఆవరణంలో స్వచ్ఛత పక్షోత్స వాల్లో భాగంగా స్వచ్ఛ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉద్యోగులు, అధికారులు, కార్మిక సంఘం నాయకులు కలిసి జీఎం కార్యాలయం ఆవరణంలో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. తొలుత ప్లాస్టిక్ నిషేదం పై అవగాహన కల్పించారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఎస్వోటూ జీఎం కృష్ణయ్య, అధికార ప్రతినిధి డీజీఎం (పర్స నల్) సలగల రమేష్, ఏరియా డి.వెంకటేశ్వర్లు, కె.వెంకట్రావ్, జే. శ్రీనివాసరావు, అనురాధ, టీబీజీకేఎస్ నాయకులు వి. ప్రభాకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్ మరణం తీరనిలోటు

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29:
తెలంగాణ ఉద్యమ కారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ మరణం తీరని లోటు అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన గురువారం విలేకర్లతో మాట్లాడారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకురాలని వారి కుటుంబసభ్యులకు మనోధైర్య ప్రసాదించాలని భగవంతున్ని ప్రార్ధిస్తూ తెలంగాణ గొప్ప కళాకారుడుని కోల్పోయిందని, సాయిచంద్ ఆకాల మృతి పట్ల సంతాపం తెలిపారు.

## త్యాగానికి,సహనానికి ప్రతీక "బక్రీద్"

**ఎమ్మెల్యే రేగా కాంతారావు**

కరకగూడెం,ప్రభాతవార్త:
త్యాగానికి,సహనానికి ప్రతీక బక్రీద్ అని ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అద్యక్షులు రేగా కాంతారావు అన్నారు.బక్రీద్ పరస్కరించుకొని కరకగూడెం మండల కేంద్రంలోని జామా మస్జిద్లో గురువారం జరిగిన సాముహిక ప్రార్థనల్లో ఆయన ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.మైనార్టీ సోదరలు ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ..పినపాక నియోజకవర్గం ఎల్ల వేళలా మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు.బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా ఆనందోత్స వాల మద్య జరుపుకుండటం ఆనందదాయకంగా ఉందన్నారు.మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం ఎన్నోపథకాలు పెట్టి అన్నిరంగాల్లో మైనార్టీ ఎదగాలని కృషి చేస్తుందన్నారు.సాముహిక ప్రార్థనలో పాల్గొనడం ఎమ్మెల్యే ఆనందంగా ఉందన్నారు.అల్లా ఆశీస్సు లు ప్రతి ఒక్కరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక,మండల అద్యక్షులు రావుల సోమయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే రేగా

కరకగూడెం,ప్రభాతవార్త:



తొలి ఏకాదశి సందర్భంగా కరకగూడెం మండల కేంద్రంలో కొలవుదీరిన శ్రీ వేంకటెశ్వరస్వామిని గురువారం దర్శించుకొని ప్రతేక పూజలు నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు,ఈ క్రమంలో ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను అంజేశారు.సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలంతో సఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యేరేగా కాంతారావు తెలిపారు.

## రామాలయ గర్భగుడి నిర్మాణపనులు ప్రారంభం

**-రామనామ స్మరణతో మారుమోగిన మొండికుంట**

అశ్వాపురం,జూన్29,ప్రభాతవార్త.
మండలపరిధిలోని మొండికుంటలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం నిర్మాణంలో ముఖ్య ఘట్టమైన దేవదేవుడు కొలువుండే గర్భగుడి నిర్మాణ పనులు గురువారం ప్రారంభించారు.ఏకాదశినాడు రామాలయ నిర్మాణంలో మేముసైతం అంటూ గ్రామస్తులు మేళతాళాలతో, భక్తిశ్రద్దల నడుమ ఆలయ నిర్మాణ ప్రాంతానికి చేరుకొని ఆలయంచుట్టూ ప్రదక్షిణలుచేసి పూజాకార్యక్రమాలు నిర్వహించిన ఇటుకలను ఆలయనిర్మాణ కమిటిసభ్యులకు అందజేశారు. రామనామస్మరణతో మొండికుంట మారుమోగింది. సర్పంచ్ మర్రి మల్లారెడ్డి,ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,గ్రామపెద్దలు ఎడ్ల ప్రతాపరెడ్డి,బండారు రవీందర్రెడ్డి, బద్దం మల్లారెడ్డి,పగడాల శంభిరెడ్డి,పాటి మన్మధరెడ్డి,మహిళలు పాల్గొన్నారు.



## నేడు కాంగ్రెస్పార్టీ మండల సర్వసభ్య సమావేశం

అశ్వాపురం,జూన్29,ప్రభాతవార్త.



కాంగ్రెస్పార్టీ మండల సర్వసభ్య సమావేశం నేడు(శుక్రవారం) మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య, పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి తెలిపారు.మండలంలోని 24గ్రామ పంచాయతీలలోని కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధికసంఖ్యలో హాజరై సమావేశాన్ని జయప్రదంచేయాలని కోరారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

పినపాక,జూన్29,ప్రభాతవార్త.
మండలంలోని ముస్లిం సోదరులు గురువారం బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండలపరిధిలోని జానంపేట, పినపాక, ఏడూళ్ళబయ్యారంలోని మసీదులు,ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటున్నట్లు ముస్లిం సోదరులు తెలిపారు.పండుగ సందర్భంగా మండలంలోని మసీదులు,ఈద్గాలు ముస్లిం సోదరుల ప్రార్ధనలతో కిటకిటలాడాయి.

## బోడారాము కుటుంబానికి రేగా పరామర్శ

**అండగా ఉంటనని హామీ**

కరకగూడెం,ప్రభాతవార్త:
ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు కరకగూడెం మండలంలో గురువారం పర్యటించారు.పర్యటనలో బాగంగా ఇటివల విద్యుత్షాక్తో ఇల్లుకాలి సర్వం కొల్పోయిన చిరుమళ్ల గ్రామానికి చెందిన బోడారాము ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రేగా చారిటబుల్ ట్రస్టు ద్వారా 25 కేజీల బియ్యం,వంట సామాగ్రి కొంతడబ్బు అందజేసి భవిషత్తులో అన్నివిధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



# భక్తిశ్రద్ధలతో బక్రీద్,తొలిఏకాదశి వేడుకలు

## -ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లింలు,-ఆలయాలకు భారులు తీరిన హిందూవులు

**మధిర,జూన్29(ప్రభాతవార్త)**

గురువారం బక్రీద్, తొలిఏకాదశి పర్వదినాలతో పట్టణంలో గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ముస్లింల పవిత్ర బక్రీద్ పండుగ నేపధ్యంలో ఈద్గాల వద్ద, మసీద్‌ల వద్ద పెద్దఎత్తున చేరి ప్రత్యేక ప్రార్ధనల(నమాజ్)లను నిర్వహించారు. మండల కేంద్రంలో, ఖాజీపురం, మాటూరు,దెందుకూరు, ఖమ్మంపాడు తదితర గ్రామాలలో ఈ నమాజ్‌కార్యక్రమాలను చేపట్టారు. ముస్లిం క్యాలెండర్ చంద్రమానం మేరకు జిల్హిజ్జామాసంలో నిర్ణయించబడే నెలవంకను చూసిన తరువాత పదోవరోజున నిర్వహించబడే ఈపండుగను జరుపుకుంటారు. ఇస్లాం మత విశ్వాసాల ప్రకారం అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం మక్కా పట్టణాన్ని నిర్మించి అక్కడే నివాసముండేవారు. ఇబ్రహీం దంపతులకు ఎంతోకాలం తరువాత ఓబిడ్డకు జన్మనిస్తారు. ఒకరోజు ప్రవక్తకు తన కుమారున్ని చంపుతున్నట్లు కలరావడంతో అల్లాహ్ ఖుర్బానీ కోరుతున్నాడన్న ఆలోచనతో ఒంటెను బలి





ఇస్తాడు. అయినప్పటికీ ఇదే కల పునరావృతం కావడంతో దేవుడు తనకుమారున్ని బలికోరుతున్నాడన్న ఆలోచనకు వచ్చి, ఆవిషయాన్ని తన కుమారునికి చెప్పి బలిఇచ్చేందుకు సిద్ధమవుతాడు. దీంతో అల్లాహ్ జిబ్రాయిల్ అనే దూత ద్వారా ప్రాణత్యాగానికి బదులుగా ఏదైనా జీవాన్ని బలిఇవ్వాలని సందేశాన్ని పంపుతాడు. అప్పటినుండి గొర్రెపొటేళ్ళను ఖుర్బానీగా బలి ఇవ్వడం ఆనవాయితీగా వస్తున్నది. ఈమాసాన్నే హజ్‌మాసంగా కూడా పిలువడం, ప్రతిముస్లిం తన జీవితకాలంలో హజ్‌యాత్రను తన స్వార్జితంతో చేయాలన్న ప్రవక్త చెప్పినట్లు ఆచరించడం జరుగుతోంది. ఈక్రమంలో మతసామరస్యానికి ప్రతీకగా సోదరభావంతో ఈపండుగను ముస్లింలు తమ కుటుంబాలతో పాటు స్నేహితులు,ఆత్మీయులైన హిందువులతో పంచుకోవడం జరుగుతోంది. ఇదిలా ఉండగా, గురువారం హిందువులు పవిత్రంగా భావించే తొలి ఏకాదశి పర్వదినం కూడా కావడంతో పెద్దఎత్తున్న వైష్ణవాలయాలలో భక్తులు పూజలను నిర్వహించారు. ప్రత్యేకించి గురువారం సాయిబాబా ఆలయాలలో జరిగే పూజలతో పాటు భక్తుల తాకిడి ఎక్కువగా కనిపించింది. పట్టణంలోని శ్రీలక్ష్మీపద్మావతిసమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో,వర్తకసంఘం శ్రీవేంకటేశ్వ రస్వామి ఆలయంలో, కోదండ రామాలయం, శ్రీసీతారామచంద్రస్వామి ఆలయం, శ్రీమృత్యుంజయస్వామి వారి ఆలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈఏడాది ప్రధమ పండుగ కావడంతో ఇండ్లలో ప్రత్యేకంగా దైవారాధనలు నిర్వహించారు.

# 2న బహిరంగ సభను జయప్రదం చేయండి

**ఎర్రుపాలెం ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభ జూలై 2 ఆదివారం సాయంత్రం 4 గంటలకు ఖమ్మంలో జరుగు తెలంగాణ జన గర్జన సభను జయప్రదం చేయాలని ఎర్రుపాలెం మండలంలో రామన్నపాడు గ్రామం నుండి ములుగుమాడు, సఖినవీడు, తక్కెళ్ళపాడు, మీనవోలు, ఎర్రుపాలెం, పెద్దగోపవరం గ్రామాల మీదుగా బనిగండ్లపాడు గ్రామం వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ చేశారు. ఈ బైక్ ర్యాలీకి ముఖ్యఅతిధిగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం బనిగండ్లపాడు గ్రామంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సూర్య విక్రమాదిత్య మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పరి గ్రామం నుండి భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ఎండనకా, వాననక తన ఆరోగ్యం సైతం లెక్క చేయకుండా వడ దెబ్బ తగిలిన తన యాత్రకు తెలంగాణ ప్రజల కోసం ఆపకుండా ఖమ్మంలో పాదయాత్ర పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జరిగే పాదయాత్ర ముగింపు బహిరంగ సభలో రాహుల్ గాంధీ ముఖ్యఅతిధిగా పాల్గొంటారు. అలాగే ఈ కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరుతారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం



మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాస్‌రెడ్డి, అనుమోలు కృష్ణారావు, యన్నం పిచ్చిరెడ్డి, బెజ్జం శ్రీకాంత్, ఎస్‌కె.బాషా, అరవింద్ రెడ్డి, న్ని గ్రామాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ పూర్తి చేయాలి

**బోనకల్ ప్రభాతవార్త:**

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని, ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి త్వరం నోటిఫికేషన్ వేయాలని యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వి.రాంబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బోనకల్ మండల ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల ఖాళీలను తాత్కాలిక ఉపాధ్యాయులతో తక్షణం భర్తీ చేయాలని, పాఠశాలల పారిశుధ్యం కోసం సర్వీస్ పర్సన్స్‌ని పంచాయతీలు నిర్వహించాలని చెప్పిన చాలా చోట్ల సమర్ధంగా అమలు కానందున విద్యాశాఖ నుండే సర్వీస్ పర్సన్స్‌ని నియమించాలని, పాఠశాల గ్రాంట్స్‌ను ఖర్చులకు అనుగుణంగా పెంచి సత్వరమే విడుదల చేయాలని, ఎఫ్ఎపి ప్రధానోపాధ్యాయులు ఉన్న చోట అదనంగా మరో ఉపాధ్యాయుని నియమించి విద్యా బోధనకు ఆటంకం లేకుండా చూడాలని, మన ఊరు మన బడి పాఠశాల పనులు సత్వరం పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని, నిధులు మంజూరు చేయకుండా ప్రధానోపాధ్యాయుల్ని బాధ్యులు చేయటం తగదని అన్నారు. ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్ వెంటనే నిర్వహించాలని, ఉపాధ్యాయ పోస్టుల రేషనలైజేషన్‌తో పాటు అవసరమైతే స్కూల్ మ్యాపింగ్ కూడా చేసి పాఠశాలలను సమర్ధంగా



నిర్వహించాలని అన్నారు. కేజీబీవీ గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, బి.ప్రీతమ్, గుగులోతు రామకృష్ణ, కోశాధికారి కె.రమేష్, జిల్లా నాయకులు ఎస్.బాబు, ఉపాధ్యక్షురాలు కే.సౌభాగ్య లక్ష్మి, టి.లక్ష్మి, పి.రాణి, పి.గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాలను పరామర్శించిన డాక్టర్ వాసిరెడ్డి

**బోనకల్ ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ సీనియర్ నాయకులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గురువారం మండల పరిధిలోని రావినూతల, చొప్పకట్లపాలెం గ్రామాలలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. మొదటిగా స్టేషన్ రావినూతలలో మండల కన్వీనర్ రావుట్ల సత్యనారాయణ సతీమణి రావుట్ల పద్మావతి ఇటీవల మోకాలికి శస్త్ర చికిత్స చేయించుకోగా ఆమెను పరామర్శించి, వారి మాతృ మూర్తికి ఇటీవల కాలు విరగగా వారి ఇరువురి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. చొప్పకట్లపాలెం గ్రామంలో తెలుగుదేశం నాయకులు మండేపూడి మోహన్‌రావు చెయ్యి విరగగా వారిని పరామర్శించారు. పక్షవాతంతో బాధపడుతున్న మండేపూడి వెంకట నర్సమ్మను, మెట్టెల లక్ష్మాద్రి భార్య సునీతను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటరీ రైతు అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ, సీనియర్ నాయకులు కొమ్మినేని సైదయ్య, చిత్తాల వెంకటేశ్వర్లు, ఏసుపోగు నాగేశ్వరరావు, మండేపూడి గోర్కి నంద్యాల వెంకటేశ్వర్లు, రాచబంటి నవీన్, బోగ్గవరపు రామచంద్రరావు, సాతెల్లి ఈశ్వరచారి, తెల్లబోయిన లక్ష్మి, తన్నీరు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.




# 2న ఖమ్మంలోజరిగే బహిరంగసభను విజయవంతం చేయండి

## - కాంగ్రెస్‌శ్రేణుల ప్రచారాన్ని ప్రారంభించిన 'నందిని'



**మధిర,జూన్29(ప్రభాతవార్త)**

పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జూలై2న ఖమ్మంలో నిర్వహించనున్న భారీ బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ కాంగ్రెస్‌శ్రేణులు గురువారం ప్రచారంలో బాగంగా మోటార్‌సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈర్యాలీలో సిఎల్పి నేత భట్టివిక్రమార్క తనయుడు సూర్యవిక్రమాదిత్య పాల్గొనగా, ఆయన సతీమణి నందినివిక్రమార్క ప్రారంభించారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ పట్టణంలోని ప్రధానవీధుల మీదుగా జిలుగుమాడు వరకు కొనసాగింది. ఈసందర్భంగా నందిని మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిచెందాలంటే కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకువచ్చిన ఘనత మల్లు భట్టివిక్రమార్కదేనని, రానున్న కాలంలో ఈప్రాంతం జిల్లాలోనే అభివృద్ధిలో ముందడుగులో ఉండాలంటే భట్టితోనే సాధ్యమన్నారు. తొమ్మిదేళ్లకాలంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తుంగలోతొక్కి, ఇచ్చిన హామీలను నెరవేర్చలేని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పనున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, కోనధనికుమార్, పారుపల్లివిజయ్, బాలరాజు,కర్నాటిరామారావు,నిడమానూరివంశీ, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తూమాటినవీన్‌రెడ్డి,మండల అధ్యక్షుడు అద్దంకిరవికుమార్‌లతో పాటు పార్టీశ్రేణులు, యువజనవిభాగం,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రూప్4 అభ్యర్థుల కొరకు ప్రత్యేక బస్‌లు

**మధిర,జూన్29(ప్రభాతవార్త)**

జూలై 1న నిర్వహించనున్న గ్రూప్4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్ధం మధిర డిపోనుండి ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు డిఎం ఎస్.దేవదానం తెలిపారు. పరీక్ష ప్రారంభంకు, సాయంత్రం పరీక్ష ఆయిన తరువాత కూడా అదనపు బస్‌లను ఏర్పాటుచేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే వారు ఈసదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, బస్సుల సర్వీసుల కోసం7382858508, 7382925289లకు సంప్రదించాలని ఆయన కోరారు.

# పాదపద్మమును బహూకరించిన భక్తులు

**ఎర్రుపాలెం ప్రభాతవార్త:**



శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం జమలాపురం నందు గురువారం తొలి ఏకాదశి పురస్కరించుకొని స్వామివారికి నరనంగా అభిషేకం, ఆంజనేయస్వామి ఆలయం నందు హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. స్వామివారికి శ్రీ దుర్గా భవం, విజయవాడ వారు శ్రీ స్వామివారికి 3 కేజీల 649 గ్రాముల వెండి(రూ.3,31,000 విలువ గలది) పాదపద్మమును శ్రీ స్వామివారికి సమర్పించారు. సంప్రోక్షణ అనంతరం స్వామివారికి అలంకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ట్రస్ట్ ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ప్రధాన అర్చక ఉప్పల శ్రీనివాస్ శర్మ, వేద పండితులు, ఆలయ ముఖ్య అర్చకులు ఉప్పల మురళీమోహన్ శర్మ, అర్చకులు రాజీవ్ శర్మ, పర్యవేక్షకులు బుర్రి శ్రీనివాస్, ఆలయ సీనియర్ అసిస్టెంట్ కే.విజయకుమారి, జమలాపురం గ్రామసర్పంచ్ ముల్పూరి స్వప్న కుమారి, కోపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ మల్పూరి శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## త్యాగానికి ప్రతీరూపం బక్రీద్ : ఎడవల్లి

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 29 - (ప్రభాతవార్త):



త్యాగానికి ప్రతిరూపం బక్రీద్ పండుగ అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. ముస్లీం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి మల్లికార్జున్, ఏలూరి రాజేష్ కుమార్, కొప్పుల రమేష్, శనగ లక్ష్మణ, అక్బర్, ఫక్రుద్దీన్, ఫైజుద్దీన్, కొండం వెంకన్న గౌడ్, స్టీఫెన్, లాజరస్ తదితరులు పాల్గొన్నారు.

## గెస్ట్ లెక్చరర్లను వెంటనే రెన్యువల్ చేయాలి

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 29 - (ప్రభాతవార్త):

సింగరేణి ఉమెన్స్ కాలేజీలో గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్‌లను వెంటనే రెన్యువల్ చేయాలని నిబంధనలకు విరుద్ధంగా వేసిన నోటిఫికేషన్ ఆపివేయాలని తెలంగాణ ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతీ సంవత్సరం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతీ సంవత్సరం జూన్ ఒకటో తేదీ నుంచి అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, గవర్నమెంట్ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, గెస్ట్ లెక్చరర్లను ప్రతీ సంవత్సరం రెన్యువల్ చేయడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రతీ సంవత్సరం సింగరేణి ఉమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ జీఎం కరస్పాండెంట్ తమ స్వలాభం కోసం తమకు తెలిసిన వాళ్లకు ఉద్యోగాలలో పెట్టుకోవడానికి ప్రతీ సంవత్సరం నోటిఫికేషన్ వేస్తూ గత ఐదు సంవత్సరాలుగా పనిచేస్తున్న లెక్చరర్లను కాదనడం అన్యాయమని, వారి భవిష్యత్తు నాశనం చేయడానికి కరస్పాండెంట్ కంకణం కట్టుకుందని, వర్కులోడ్ ప్రకారం ఇంగ్లీష్‌కి పోయిన సంవత్సరం వరకు ఇద్దరు లెక్చరర్లు పనిచేశారని, వారందరికీ వెంటనే పర్మినెంట్ చేయాలని కోరారు.

## ఈపీ ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, ఫోర్‌మెన్ కౌన్సిలింగ్ పోస్ట్‌పోన్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

కొత్తగూడెం, జూన్ 29 - (ప్రభాతవార్త):

ఈ నెల 28వ తేదీన జరగాల్సిన ఈపీ ఎలక్ట్రీషియన్, ఈపీ ఫిట్టర్, ఈపీ ఫోర్‌మెన్ కౌన్సిలింగ్ పోస్టుపోన్ చేసినందుకు ఐఎన్‌టీయూసీ యూనియన్ తీవ్రంగా ఖండిస్తుంది. ఐఎన్‌టీయూసీ యూనియన్ కార్యాలయంలో జనరల్ సెక్రటరీ త్యాగరాజు మాట్లాడుతూ... వివిధ ఏరియాల్లోని ఓపెన్‌కాస్ట్ మైన్‌లో టీటీసీ పూర్తి చేసిన టెక్నీషియన్‌కు కౌనిసలింగ్ జరిపి సీనియార్టీ ప్రకారం పోస్టింగ్ చేయాల్సిందిగా ఐఎన్టీయూసి డిమాండ్ చేస్తుందన్నారు. ఈ మీటింగ్‌లో ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ పాల్గొన్నారు.

## అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన రజాక్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఏరియా సెక్యూరిటీ సిబ్బంది

కొత్తగూడెం, జూన్ 29 - (ప్రభాతవార్త):

సింగరేణి మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేసన్ అధ్యక్షుడిగా ఎన్నికైన రజాక్‌ను ఏరియా సెక్యూరిటీ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్, తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని టీబీజీకేఎస్ సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్ పిట్ సెక్రటరీ సుద్దాల నర్సింగం ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛాలు అందించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డినడ, రాజేష్, హనోక్ రాజు, చంద్రమోహన్, త్రిపాటి, విజయ్‌కుమార్, సుబ్బారావు పాల్గొన్నారు.

# అల్లా దయవల్ల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

### - ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 29 - (ప్రభాతవార్త):



అల్లా దయవల్ల కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. బక్రీద్ సందర్భంగా కొత్తగూడెం బోడగుట్ట ఈద్గాలో ప్రత్యేక నమాజ్‌లో ఆయన పాల్గొని ప్రార్థనలు చేశారు. సీఎం కేసీఆర్ మైనార్టీల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, చైర్మన్లు, నాయకులు, కార్యకర్తలు, ఈద్గా కమిటీ అధ్యక్షులు, సభ్యులు, ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# గీత వృత్తిని ప్రమాద రహిత వృత్తిగా చేయడమే లక్ష్యం

### - గీత పారిశ్రామిక సహకార సంస్థ చైర్మన్ పల్లెరవికుమార్‌గౌడ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



గీత వృత్తిని ప్రమాద రహిత వృత్తిగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని గీత పారిశ్రామిక సహకార సంస్థ చైర్మన్ పల్లెరవికుమార్‌గౌడ్ అన్నారు. గురువారం జనగామ జిల్లాకేంద్రంలో నిర్వహించిన రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథులుగా విశిష్ట అతిథులుగా పల్లెరవికుమార్‌గౌడ్ ముఖ్య అతిథులుగా మేకపోతుల వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈసందర్భంగా రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండులక్షల 60మంది గీత కార్మికులు గీతవృత్తిని కొనసాగిస్తున్నారని, దాదాపు 5లక్షల మంది గీత వృత్తిపై ఆధారంగా చేసుకుని బతుకుతున్నారని అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా వృత్తిపట్ల కుట్ర పూరితంగా వ్యవహరించారని, వృత్తిలో ఆధునీకరన లేకుండా చేశారని ఆవేదన వ్యక్తంచేశారు. వృత్తిలో వైఫల్యాలు అరికట్టి చావులను ఆపడమే లక్ష్యంగా పనిచేద్దామని సూచించారు. వృత్తి నిర్లక్ష్యం చేయకుండా తాటి, ఈత వాహనాలను కాపాడుకుందాం అని వాటి పెంపుకు చేద్దామని ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం రాష్ట్రంలో 600మందికి పైగా ప్రమాదానికి గురవుతున్నారని, కాళ్లు, చేతులు విరగడం జరుగుతుందని, 150మందికిపైగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంత ప్రమాదాలు ఏవృత్తిలో లేవన్నారు. నీరా తాటి ఈత ఉత్పత్తులు పరిశ్రమ నెలకొల్పాలని యువతీ యువకులకు ఆర్థికసహకారం అందించాలని సభ్యులందరికి ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని, కోటి వరాల పథకంలో 439సొసైటీలకు ఇచ్చిన భూములు అన్ని అన్యాక్రాంతం కాకుండా చూసి వాటిలో చెట్లు నాటే కార్యక్రమం చేపట్టాలని కోరారు. చెట్ల పెంపకానికి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని, 560జీవో అమలుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం బాధితులకు కార్పోరేషన్ ద్వారా మంజూరైన చెక్కులను రవికుమార్ అందచేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ కార్యదర్శులు చౌగాని సీతారాములు, ఎస్.రమేష్, బూడిద గోపి, అరుణ్, అంజయ్య, ఉపాధ్యక్షులు గోవిందు, వెంకటనర్సయ్య, గౌని వెంకన్న, వెంకటమల్లయ్య, బలగాని జయరాములు, వివిధ జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# కురుమసంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సమర్పణ

జనగామ టౌన్, జూన్ 29 (ప్రభాతవార్త) :



తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప కామరాతి, అక్క మహంకాళి దేవళ్లకు భక్తిశ్రద్ధలతో జనగామ పట్టణ కురుమసంఘం ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు బాల్దే మల్లేశం పట్టు వస్త్రాలు సమర్పించగా గౌరవ అధ్యక్షులు మోటె దేవేందర్ మొదటి బోనాన్ని సమర్పించారు. అనంతరం పట్టణంలోని అన్ని ప్రాంతాల కురుమలు ఒగ్గు కళాకారుల నృత్యాలతో, డోలువాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా బోనాలతో బొడ్రాయి దగ్గర నుంచి నెహ్రూపార్కు మీదుగా సమూహంగా బీరప్ప దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం స్వామివారలకు నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చేవెళ్ల సంపత్, జిల్లా అధ్యక్షులు కంచరాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి జూకంటి శ్రీశైలం, కోశాధికారి కేమిడి ఉపేందర్, కోప గౌరవ అధ్యక్షులు బాల్య సోమయ్య, అధ్యక్షులు కర్రె కృష్ణ, కోప కార్యదర్శి మంత్రి శ్రీశైలం, కోశాధికారి ఎండ్రు వైకుంఠం, పెద్దకురుమలు మోటె లింగయ్య, మోటె శ్రీను, కౌన్సిలర్లు పెర్నె స్వరూప, ఆంజనేయులు, కర్రె శ్రీనివాస్, జూకంటి లక్ష్మీ శ్రీశైలం, బాల్దెకమ లమ్మ, మంత్రి సుమలత శ్రీశైలం, జిల్లా నాయకులు జయ మల్లేశం, ఆలేటి సిద్దిరాములు, పిక్క బీరప్ప, దయ్యాల శ్రీను, దేవర ఉపేందర్, బాల్దె సత్తయ్య, జూకంటి మధు, కడకంచి మధుసూదనన, కడకంచి మల్లేశం, జెట్ట యాదగిరి మంగ సిద్దులు, మంగ శ్రీశైలం, బాల్దె యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ఆరోపణలు

బచ్చన్నపేట, జూన్ 29 (ప్రభాతవార్త) :



కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు చిల్లర మాటలు మాట్లాడుతున్నారని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకుడు నల్లగోని బాలకిషన్ గౌడ్ అన్నారు. గురువారం అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బుధవారం బీఆర్ఎస్ నాయకులు ముత్తిరెడ్డి కుటుంబ విషయంలో రాజకీయం చేస్తున్నారని అన్నారు. అసలు ముత్తిరెడ్డిని అతని కూతురే అసహ్యించుకుంటు తన పేరుమీద ఉన్న స్థలంను సంతకు అప్పచెప్పిందని అన్నారు. తుల్జాభవాని చిన్నపిల్లకాదని గుర్తుచేశారు. అసలు ఉద్యమ ద్రోహి ఎవరోరాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. ఆనాటి ఉద్యమకారులను ఆనవాలు లేకుండా చేసి టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి ఉద్యమ ద్రోహులను పక్కనపెట్టుకున్న కేసీఆర్‌కు గుణపాఠం తప్పదన్నారు. కబ్జాలు చేసుకునే ముత్తిరెడ్డికి స్థలాలు కొని పాఠశాలలకు, హాస్టళ్లకు విరాళంగా ఇచ్చిన కొమ్మూరి గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఓబీసీ మసూద్, బుచ్చిరాజు, అమృతరెడ్డి, మహిపాల్‌రెడ్డి, సురేందర్ రెడ్డి, కర్ణాకర్, సిద్దులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాలు తప్పవు

**తోట దేవీప్రసన్న**

పాల్వంచ, జూన్ 29 - ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, అధికారం వచ్చి తొమ్మిది సంవత్సరాలు ముగస్తున్నా మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డా అప్పటికీ కూడా గ్రామీణ ప్రాంత సమస్యలు సమస్యలుగానే ఉన్నాయని జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. పాల్వంచ మండలంలోని జగన్నాథపురంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు పట్టా పాస్ పుస్తకాలు రైతు రుణమాఫీ, డ్వాక్రా సంఘాల మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు మంచినీటి సమస్య, రోడ్లు, కాలువలు,



పారిశుధ్యం సరిగ్గా లేక అనారోగ్యానికి నష్టం వాటిల్లే విషజ్వరాలు అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని, ఎన్నికల దగ్గరకు వస్తున్నాయని, కాబట్టి గృహలక్ష్మీ పథకాన్ని తెరమీదికి తీసుకొచ్చారని, మూడు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణం కోసం ఇస్తామని ప్రకటించారని, ఇది కేవలం ప్రజలను మోసం చేయడానికేనని అన్నారు. ఈ కార్యక్రమంలో శారద, సత్తమ్మ, జమున, యాస్మినా, పద్మ, శ్రీలక్ష్మి, భారతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తెలంగాణ జనగర్జన సభను విజయవంతం చేయండి

పాల్వంచ, జూన్ 29 - ప్రభాతవార్త:



జూలై 2వ తేదీన ఖమ్మంలో జరిగే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ జన గర్జన సభ, పీపుల్స్ మార్చు ముగింపు సభను జయప్రదం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్‌గాంధీ ప్రత్యేకంగా విచ్చేయుచున్న తెలంగాణ జన గర్జన సభకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, రాహుల్‌గాంధీతో పాటు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ తెలంగాణ ఇంచారజ్జి మాణిక్‌రావు ఠాక్రే, రేవంత్‌రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, రేణుక చౌదరిలు పాల్గొంటారని అన్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు మరికొందరు నాయకులు చేరికలు ఉంటాయని, ఖమ్మంలో జరిగే ఈ సభ చరిత్రలో నిలిచిపోయేలా ప్రతీ ఒక్కరు కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్నగౌడ్, పైడిపల్లి మనోహర్‌రావు, ఊకంటి గో పాలరావు, జాలె జానకీరెడ్డి, యర్రంశెట్టి ముత్తయ్య, తుమ్మల శివారెడ్డి పాల్గొన్నారు.

## భారత్ బచావో బ్రోచర్ ఆవిష్కరణ

ములకలపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :

జాతీయోద్యమ ఆకాంక్షల సాధన కోసం పోరాట నిమిత్తం ఏర్పాటు చేసుకున్న భారత్ భచావో ఉద్యమానికి ప్రతిఒక్కరూ కదిలిరావాల్సిన అవసరం ఉందని భారత్ బచావో రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లెల రామనాథం, జిల్లా చైర్మన్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య, జిల్లా వైస్ చైర్మన్ ఎస్‌కె.నబీ సాహెబ్‌లు పిలుపునిచ్చారు. గురువారం ములకలపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భారత్ బచావో బ్రోచర్‌ను ఈ సందర్భంగా వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మనువాద కార్పోరేట్ ఫాసిస్టు విధానాలను అడ్డుకుందామని, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందామని, ప్రజాస్వామిక లౌకిక విలువలను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. విద్య, వైద్య, ఉపాధి రంగాలు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని, అన్నిరకాల వనరులపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ అజమాయిషీ ఉండేలా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి, బషీర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బక్రీద్ పర్వదినం

చంద్రుగొండ, జూన్ 29 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలంలోని అన్ని గ్రామాల్లో బక్రీద్ పండుగను ముస్లీం సోదరులు గురువారం ఘనంగా నర్విహించారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మత పెద్దలు పండుగ గురించి వివరించారు. ప్రార్ధనల అనంతరం ఇతర మతాల వారిని ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చంద్రుగొండ మండలంలో వర్షం కురియడంతో ఈద్గాల వద్ద ప్రార్ధన చేసుకునే అవకాశం లేకపోవడంతో మసీదుల్లోనే ప్రార్ధనలు నిర్వహించారు.

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసిన చంద్రుగొండ మండల నాయకులు

చంద్రుగొండ, జూన్ 29 - ప్రభాతవార్త:



టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని గురువారం హైదరాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లుతో పాటు చంద్రుగొండ మండల కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డిని దుశ్శాలువాలు కప్పారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని వివరించారు. ఈకారర్యక్రమంలో జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, నల్లమోతు రమణ, రామకృష్ణ, బొర్రా సురేష్, పద్దం వినోద్, సంకా కృపాకర్, మనోహర్‌లు పాల్గొన్నారు.

## మండలంలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం

లక్ష్మీదేవిపల్లి, జూన్ 29 - ప్రభాతవార్త:

మహాజన సంపర్క్ లో భాగంగా దేశ వ్యాప్తంగా బీజేపీ పార్టీ చేపడుతున్న ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీనగర్ పంచాయతీలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పాల్గొన్నారు. శ్రీనగర్ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య అస్తవ్యస్తంగా ఉండటం, తాగునీరు సమస్య అధికంగా ఉండటం, వారు పడుతున్న అనేక ఇబ్బందుల్ని స్థానికులు కోనేరుకు విన్నవించారు. గత తొమ్మిదేళ్ల కాంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కోసం ధరఖాస్తు చేసుకున్నా ఇంత వరకు ఒక్కరు కూడా ఇవ్వలేదని అన్నారు. మీ సమస్యలని అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రవీందర్, నరేంద్రబాబు, రాయుడు నాగేశ్వరరావు, మాలోత్ గాంధీ, రమాదేవి, కవిత, యాదవ్, రాజా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## షిర్డీ సాయిబాబా దేవాలయంలో కొత్వాల ప్రత్యేక పూజలు

పాల్వంచ, జూన్ 29 - ప్రభాతవార్త:



పాల్వంచ మండల పరిధిలోని లక్ష్మీదేవిపల్లి పంచాయతీ సాయినగర్‌లో శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారి సతీష్ అయ్యగారు ఆధ్వర్యంలో అభిషేకాలు, అలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు కార్యక్రమాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల వెంకటేశ్వర్లు, పల్లపు యాకయ్య, మిర్యాల కమలాకర్, శ్యాం, సాయి ప్రసాద్, అశోక్‌బాబు, కొత్త వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్

పాల్వంచ, జూన్ 29 - ప్రభాతవార్త:



త్యాగాలకు ప్రతీకగా ముస్లీం సోదరులు జరుపుకునే బక్రీద్ పండుగ అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. పాల్వంచలో ముస్లీం సోదరులను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగనిరతితో పాటు మనోవాంఛ, స్వార్ధం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవత్వాన్ని వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగ ప్రధాన పరమార్ధం అని అన్నారు. నూకల రంగారావు, కొండం వెంకన్న గౌడ్, కట్టా సోమయ్య, గుండా శ్రీనివాసరావు, ఎస్‌కే షఫీ పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యం

**- బీఎస్పీలో పలువురి చేరిక**

పాల్వంచ, జూన్ 29 - ప్రభాతవార్త:

బహుజన రాజ్యాధికార సాధనే లక్ష్యంగా అందరూ కృషి చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. పాల్వంచ పట్టణ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాటబోయిన వసుంధర ఆధ్వర్యంలో గురువారం పలువురు బీఎస్పీ పార్టీలో చేరారు. వారికి పార్టీ కార్యాలయం వద్ద కామేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఎస్పీకి పట్టణ, గ్రామాల్లో మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ప్రజలకు కనీస అవసరాలైన విద్య, వైద్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. జనాభాలో 85 శాతానికి పైగా ఉన్న బహుజనుల హక్కులను స్వేచ్ఛను అగ్రవర్ణ పాలకులు కాలరాస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, కన్వీనర్ బండి రమణి, కాటబోయిన ఇంద్రచరణ్, అంజలి, హర్షిత, ఎండీ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.






## పొంగులేటి సభను విజయవంతం చేయండి

**-దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



జూలై 02వ తేదీన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మంలో జరగనున్న తెలంగాణ జనగర్జన సభకు భారీగా పొంగులేటి అభిమానులు, కార్యకర్తలు తరలిరావాలని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ పిలుపునిచ్చారు. గురువారం పొంగులేటి అనుచరులతో సమావేశమైన జడ్పీటీసీ తెల్లం సీతమ్మ మాట్లాడుతూ .. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగే జనగర్జన సభకు ఏఐసీసీ నాయకుడు రాహూల్‌గాంధీ హాజరవ్వనున్నారని ఆయన సమక్షంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి డా.తెల్లం వెంకట్రావులు కాంగ్రెస్ పార్టీలో చేరనున్న సందర్భంగా అభిమానులు సభకు భారీగా తరలి రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి వర్గీయులు, రైతు సంఘం అధ్యక్షుడు బత్తుల శోభన్‌బాబు, సీనియర్ నాయకుడు పూజారి సూర్యచంద్రరావు, నర్సాపురం సర్పంచ్ వర్సా శివరామకృష్ణ, గంగోలు సర్పంచ్ మడకం చంద్రశేఖర్, అంగడాల సుబ్బారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అగ్నిబాధిత కుటుంబాలకు వితరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్దబండిరేవు గ్రామంలో గత 5 రోజుల క్రితం ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో జర్వం కోల్పోయిన సోయం రాజమ్మ కుటుంబాన్ని దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకుడు పిలకా వెంకటరమణారెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్ తెల్లం వరలక్ష్మి చేతులమీదుగా బాధిత కుటుంబానికి బియ్యం, దుస్తులు, నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య దృష్టికి ప్రమాద విషయమై తెలియజేసి బాధిత కుటుంబానికి డబుల్‌బెడ్‌రూం ఇళ్ళు వచ్చేలా కృషి చేస్తామని బాధిత కుటుంబానికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాయిచంద్ అకాల మృతికి సంతాపం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడు గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ అకాల మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ కళాకారుల ప్రచార కార్యదర్శి లక్ష్మీనగరం గ్రామనగరం గ్రామానికి చెందిన కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా సాయిచంద్‌కు శ్రద్ధంజలి ఘటిస్తూ తెలంగాణ ఉద్యమంలో తన ఆట, పాటలతో గాయకుడిగా చురుకైన పాత్ర పోషించి బీఆర్ఎస్ పార్టీకి తన పాటల ద్వారా ఎనలేని సేవ చేశాడని, తెలంగాణ ఉద్యమ గాయకుడిగా గుర్తింపు పొందిన సాయిచంద్‌మరణం బాధాకరమని, తాను భౌతికంగా మన మధ్య లేకున్నా సాయిచంద్ పాడిన రైతేరాజు, మేము కళాకారులం .. ప్రజాకళాకారులం పాటలు చిరకాలం నిలిచిపోతాయని, సుదీర్ఘ కాలంగా తనకు ఎంతో పరిచయం ఉన్న వ్యక్తి సాయిచంద్ అని, సాయిచంద్ మృతిపట్ల సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు.

## పూర్తి స్థాయిలో బూత్ కమిటీలు వేయాలి

**-బీజేపీ రాష్ట్ర విస్తారక్ పీ.వీ.రాఘవులు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సమావేశం బుధవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి ఇంటి వద్ద జరగగా ముఖ్యఅతిధిగా రాష్ట్ర పార్టీ నియమించిన విస్తారక్ పీ.వీ.రాఘవులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త పోలింగ్ బూత్ అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేసి తెలంగాణలో అధికారం సాధించే విధంగా పనిచేయాలని, పట్టణంలోని 39 పోలింగ్ బూత్‌లో పూర్తిస్థాయి కమిటీలు వేయాలని, ప్రతి పోలింగ్ బూత్‌లో సమీక్షా సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు సూచనలు ఇవ్వడం జరుగుతన్నదని అన్నారు. ఈ సమావేశ అనంతరం మహాజన సంపర్క్‌లో భాగంగా భగవాన్దాస్ కాలనీ 162, 165 పోలింగ్ బూత్లలో ఇంటింటికి కరపత్రములను, స్టికర్లను ఇచ్చి 90 90 90 20 24 నెంబర్లకు మిస్డ్ కాల్ ఇచ్చి ప్రధానికి మద్దతుగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ బోడ సత్యనారాయణ, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్, ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, త్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, ఫుల్ టైమర్ నరసింహారావు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పిసి కేశవ్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ములిశెట్టి నిఖిల్, యువ మోర్చా మండల అధ్యక్షులు అన్నం హరీష్, ప్రధాన కార్యదర్శి ఓ.సాయి, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, అల్లాడి వెంకటసుబ్బయ్య, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, దళిత మోర్చా మండల అధ్యక్షులు వి.క్రాంతిబాబు, మండల కార్యదర్శి కలసాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పర్వదినం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెంలోని ముస్లీంలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగరంలోని మసీదులో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు, ముస్లీంలను కలుసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మానవాళిలో ఆవరించి ఉన్న పశుత్వాన్ని అరికట్టి నిష్కలంత హృదయాలుగా ఉండడం అనేది దైవానికి ప్రీతికరమని, బక్రీద్ అందర్భోదమని పలువురు వక్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లీంలు ఎం.డీ.షాజహాన్, ఎం.డీ.రబ్బాని, షేక్ హుస్సేన్ అహ్మద్, ఎం.డీ.జానిపాషా, ఎం.డీ.భేగ్, పలువురు ముస్లీంలు పాల్గొన్నారు.

## శాకంబరీ ఉత్సవాల సందర్భంగ అమమవారి వస్త్రాలంకరణ దుస్తులు బహూకరణ

సారపాక, ప్రభాతవార్త:



వాసవి క్లబ్, సారపాక గ్రేటర్, వనిత సారపాక వారి ఆధ్వర్యంలో గాంధీనగర్‌లో గల శ్రీ కనకదుర్గ అమ్మవారి శాకంబరీ ఉత్సవాలలో అమ్మవారి వస్త్రాలంకరణలో అమ్మవారికి, ఉత్సవ మూర్తులకు చీరలు, పంచ కండవలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కంచర్ల వీరభద్రరావు, కేతేపల్లి భవాని, కార్యదర్శి బచ్చు సతీష్, పచ్చిపులుసు లక్ష్మీతేజ, కోశాధికారి కేదారిశెట్టి సోమేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి కేతేపల్లి ప్రవీణ్, రేపాక రాజ్యలక్ష్మి, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి బిడ్డల ఆనందంలో అనిత

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



పండుగ రోజు అందరూ కుటుంబ సభ్యులతో హాయిగా గడపాలనుకుంటారు. కానీ హైద్రాబాద్ మహా నగరానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తురాలు శ్రీ శుభధ వెంచర్స్ చైర్మన్ యెర్ర అనిత మాత్రం అలా ఆలోచించలేదు. మొదటి నుండి పేదలకు సాయం చేసే గుణం వీరిది. ప్రజలకు సేవ చేస్తూ పేదలంటే అమితంగా ముక్కువ చూపే అ అనిత చిన్న నాటి నుండి నుండి బీదవారిని దగ్గరికి తీసు మనస్తత్వం. గురువారం భద్రాచలం ఏజెన్సీలో ఉన్న ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో కడు బీద గిరిజనులతో ముచ్చటించారు. తాను తెచ్చిన పండ్లు, బిస్కెట్, బ్రెడ్, చాక్లెట్ కేకులు అందరికి పంచి పెట్టారు. అనంతరం వారితో కాసేపు ముచ్చటించి వారి కళ్ళల్లో చూసిన ఆనందం నా మనసుకు తాకిందని, ఆనంద బాస్పాలు కార్చుతూ ముచ్చటించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. మీకు ఎప్పుడు ఏ అవసరం ఉందని చెప్పినా అండగా ఉంటానని, అలాగే మనసున్న ప్రతి ఒక్కరూ తమ వంతుగా ఇలాంటి వారికి సహాయ సహకారాలు అందించెందుకు ముందుకు రావాలని అనిత కోరారు. వీళ్ళంతా అభం శుభం తెలియని గొత్తికోయలని, అడవి తల్లినే నమ్ముకుని అడవి మీదనే ఆధారపడ్డ కుటుంబాలని, వీళ్లలో బ్రతుకు కోసం పడే ఆరాటం పోరాటం తప్ప మరేమీ కనపించదని, మనస్సులో కల్మషం లేని ఈ గొత్తికోయలు బిడ్డల జీవన పరిస్థితిని చూసి చలించానని అన్నారు.

## సిపిఎం గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:

ప్రజా పోరాటాల రధసారధి సిపిఎం గెలుపుతోనే భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఎం పార్టీ భద్రాచలం పట్టణ స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు కొనసాగాయి. పార్టీ నిర్మాణం, కర్తవ్యాలు పాఠ్యాంశమును పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు బోధించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలోని సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందుతున్నాయని విమర్శించారు. నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం ముందు ఉంచి పరిష్కరించే దాంట్లో ప్రజా ప్రతినిధులు చొరవ చూపటం లేదని అన్నారు. సిపిఎం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలుపై ప్రజలను సమీకరించి ఆందోళన, పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అమరవీరులు నిర్మించిన ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత ప్రతి పార్టీ సభ్యునిపై ఉందని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలు విశ్వాసంతో పని చేయాలని అన్నారు. పార్టీ నిర్మాణం, విస్తరణ పై నాయకులు, కార్యకర్తలు దృష్టి పెట్టాలని పిలుపుఏనిచ్చారు. చివరగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి ప్రసంగించి ముగించారు. ప్రిన్సిపాల్‌గా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి వ్యవహరించగా, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం.రేణుక, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి.వెంకటరెడ్డ, బండారు శరత్‌బాబు, వై.వెంకటరామారావు, పి.సంతోష్‌కుమార్, డి.లక్ష్మి, శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, లక్ష్మణ్, భూపేంద్ర, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న మడిసిలేరులో వైద్యశిభిరం విజయవంతం

చర్ల ప్రభాతవార్త:

సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో డాక్టర్ దివ్య నయన ఆధ్వర్యంలో గురువారం చిన్న మిడిసిలేరు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటి, ఇంటి జర్వం సర్వే చేసి, మురికి కాలువలలో, నీటి గుంతలలో యాంటి లార్వాల్ టేమిఫోస్ ద్రావణం చల్లటం జరిగింది. 2 జ్వరం కేసులు నమోదు చేసి రక్త పరీక్ష నెగెటివ్ వచ్చిందని, 48 మందికి సాధారణ వ్యాధులకు చికిత్స చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంఓ సత్యనారాయణ, హెచ్ఈఓ బాబురావు, హెల్త్ సూపర్వైజర్ కనక దుర్గ, హెల్త్ అసిస్టెంట్ వేణు, కృష్ణ వేణి, ఆశాలు నాగ లక్ష్మి, కుమారి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సురేష్ పంచాయతీ పరిధిలో గ్రామాలలో బ్లీచింగ్ చల్లించారు. గ్రామాలలో ప్రతీ శుక్రవారం డ్రై డే నిర్వహించి సాయంత్రం పూట ఫోగింగ్ చేయవలెనని, దోమలు వృద్ధి చెంద కుండా నియంత్రణ చర్యలు చేయాలని సూచించారు.

# ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: పవిత్రమైన బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం గోల్లగూడెం ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్ధనలో మంత్రి పువ్వాడ పాల్గొని వారితోపాటు సమాజ్ ఆచరించారు. ఈ సందర్భంగా వారికి ఆత్మీయ ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని అభిలషించారు. త్యాగానికి ప్రతీకైన బక్రీద్ పండుగను ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలన్నారు. బక్రీద్ పుణ్యఫలంతో రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సౌభ్రాతృత్వం, సుహృద్భావ వాతావరణం వెల్లివిరియాలని కోరారు. దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో నిమగ్నమైన ప్రజలు వేడుకను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.

### ఉద్యమ గాయకుడి మృతి పట్ల

# కన్నీటి పర్యంతమైన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**-ప్రజలను ఉర్రూతలూగించిన గాయకుడు**

**-చిన్నతనంలోనే మరణించడం బాధాకరం**

**-ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: తెలంగాణ ప్రజలను తన పాటలతో ఉర్రూతలూగించిన సాయిచంద్ పాటల గని అని, అతని మరణం తీరని లోటని ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూధన్ అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో కళాకారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఘనంగా సాయిచంద్‌కు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ గాయకుడు సాయిచంద్ చిన్నతనంలోనే మృతి చెందడం పార్టీకి తీరని లోటన్నారు. 38 ఏళ్లలోనే గుండెపోటుతో మరణించడం విషాదకరమన్నారు. తనకు సాయించద్‌కు అత్యంత సాన్నిహిత్యం ఉందన్నారు. అనేక సందర్భాల్లో తనతో పాటలు పాడాలని ఉందని, ప్రజల్లో ఇంకా చైతన్యం తీసుకుంాఆవాల్సిన అసవరం ఉందని అనేవాడని తెలిపారు. వేదికల మీదు ప్రసంగించడంకంటే తన పాటలతో ప్రజలను, నాయకులను మంత్ర ముగ్ధుడిని చేసేవాడని వెల్లడించారు. సీఎం కేసీఆర్ సైతం ఆయన పాటలను ఎంతో ఆసక్తిగా వినేవాడినని, అనేక సందర్భాల్లో సాయి చంద్‌ను పొగిడాడని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సాయి చంద్ ను గుర్తుచేసుకుంటూ తాతా మధుసూదన్ ఒక్కసారిగా కన్నీటి పర్యంత మయ్యారు. ఆయ న కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కొండబాల కోటేశ్వరరావు, నల్లమల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ కమర్తపు మురళి, చింతనిప్పు కృష్ణ చైతన్య, ఉద్యమకారులు, కళాకారులు పాల్గొన్నారు. కళాకారులు సైతం సాయిచంద్ పాడిన పాటలు పాడి ఘనంగా నివాళులర్పించారు.

# ఎమ్మెల్యేగా గెలవకముందు..గెలిచాక జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలి

**-ఎమ్మెల్యేకు గ్రామస్థుల ఘనస్వాగతం**

**-ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఎవరూ చేయలేదు : ప్రజాప్రతినిధుల హర్షం**



*ములకలపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :* అశ్వారావుపేట ఎమ్మెల్యేగా తాను గెలవకముందు...గెలిచాక నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకోవాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని కమలాపురం పర్యటనకు వచ్చిన ఆయనకు గ్రామస్థులు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు పూలుచల్లి స్వాగతం పలికారు. తొలుత ఆయన కమలాపురంలో బీఆర్ఎస్ గ్రామకమిటీ, మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా బీఆర్ఎస్ దిమ్మెను నిర్మించారు. ఎమ్మెల్యే ఈ దిమ్మె వద్ద బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి స్థానిక నాయకులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం గ్రామస్థులతో సమావేశమయ్యారు. కమలాపురంలో రూ.4కోట్లతో మూడు బ్రిడ్జిజలు మంజూరు చేయడం పట్ల గ్రామస్థులు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మాజీ వైస్ ఎంపీపీ గొల్ల రమణ, వాసవీక్లబ్ అధ్యక్షులు బిక్కుమళ్ల సుధాకర్, ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిన్నారులు సైతం ఎమ్మెల్యేను చూసి డ్యాన్స్ చేస్తూ గ్రామంలోకి తీసుకువెళ్లారు. అనంతరం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన గొల్ల వీరభద్రం నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్యపరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి అవసరం ఉన్నా సంప్రదించాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలవకముందు, గెలిచాక జరిగిన అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకుని తనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఎంపీపీ మట్ల నాగమణి మాట్లాడుతూ ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఉండటం వల్లే మనం ఇంత అభివృద్ధి సాధించామని, సీఎం కేసీఆర్‌ని ఎమ్మెల్యే మెచ్చా అడిగిన వెంటనే మంజూరు చేస్తున్నారని, మారుమూల ప్రాంతాల్లో పర్యటించి ఇక్కడి అభివృద్ధి చేసి చూపిన ఎమ్మెల్యే కన్నా మనకు ఇంకేంకావాలని ఆయన పనితీరును మెచ్చుకున్నారు. దమ్మపేటజడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు, ఎంపీటీసీ మెహరామణి, సర్పంచ్‌లు గొల్ల పెంటయ్య,కీసరి శ్రీనివాసరావు, మండల నాయకులు పామర్తి వెంకటేశ్వరరావు, కోమళ్ల దుర్గాప్రసాద్, ఇనుగంటి రాము, సీతారాములు, అడపా నాగేశ్వరరావు, మంగపతి, చందర్‌రరావు, కోంద్రు సుందర్‌రావు, కొమరయ్య, అమర్నాధ్, రాజారవు, సీతారాములు, బాల అప్పారావు, తాటి ప్రవీణ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## తొలి ఏకాదశి పర్వదినము సందర్భంగా సాయినాధుని దీక్షాపరులచే వివిధ రకాల పూలతో శోభాయాత్ర

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలో స్థానిక గాంధీచౌక్ వరప్రదాత షిర్డీ సాయి మందిరం గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా గురువారం తొలి ఏకాదశి పర్వదినము



పురస్కరించుకొని దీక్షాపరులచే వివిధ రకాల పూలతో మూడోవ పట్టణం కొన్ని ప్రాంతాల్లో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి పుష్పాలతో అర్చన, అభిషేకం, పల్లకి సేవ వంటి కార్యక్రమాలు నిర్వహించి, మహిళలచే ప్రత్యేక హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు దంపతులు, అర్వపల్లి నిరంజన్ దంపతులు, వెంకట జగన్మోహన్‌రావు దపంతులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

**-లక్ష్మి నరసింహ స్వామి ఆయలంలో మంత్రి పువ్వాడ ప్రత్యేక పూజలు**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ప్రధాన ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం ఆషాడ శుద్ధ తొలి ఏకాదశి సందర్భంగా ప్రధాన ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయం(గుట్ట)లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేరళ తాత్వికులకు మంత్రి పువ్వాడ సాష్టాంగ నమస్కారాలు చేసి ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆలయం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్చకులకు నూతన సంద్రాయ వస్త్రాలకు బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోలి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ బుడిగం శ్రీను, పొన్నం వెంకటేశ్వర్లు, వీరయ్యా, చంద్రకాంత్, రోహిత్, చిన్ని మధు తదితరులు పాల్గొన్నారు.

# పోడు పట్టాల పంపిణీకి సర్వం సిద్ధం

**- నేడు ఇద్దరు మంత్రుల చేతుల మీదుగా లబ్దిదారులకు పట్టాలు అందజేత**
**- జిల్లాలో 50,595 మంది రైతులకు పట్టాలు**
**- 1,51,195 ఎకరాలకు పట్టాలు సిద్ధం**
**- పాల్వచం సుగుణా గార్డెన్ వేదికగా పట్టాలు అందజేత**
**- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, జూన్ 29 – ప్రభాతవార్త:

ఏజెన్సీ గిరిజన పోడు రైతుల కల నెరవేరబోతోంది... ఇంకా కొన్ని గంటలే మిగిలాయి... పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఏళ్లుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న పోడు రైతులకు ప్రభుత్వం తీపికబురు అందించింది. అర్హులైన పోడు పట్టాలు ఇవ్వనుండటంతో వానాకాలం రైతుబంధు కూడా అందజేయనున్నుట్లు ప్రకటించింది. దీంతో పోడు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్‌కు రైతులంతా రుణపడి ఉంటామని ముక్తకంఠంతో చెప్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అత్యధికంగా రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మొత్తం 50,595 మంది పోడు రైతులు ఉన్నారు. 1,51,195 ఎకరాల్లో పోడు సాగు చేసుకుంటున్నారు. ఇందుకోసం పాస్ పుస్తకాలను కూడా సిద్ధం చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అప్పటి ప్రభుత్వం కేవలం 24 వేల మందికి మాత్రమే పట్టాలు ఇచ్చింది. దీంతో అర్హులైన వారికి పట్టాలు రాక ఇన్ని సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లుగా పోడు సాగు చేసుకుంటున్న రైతులకు ప్రభుత్వం డబుల్ ధమాకా ఇచ్చింది. రైతులకు పోడు పట్టాలు ఇవ్వడంతో పాటు వారికి వానాకాలం రైతుబంధు సాయం అందించనుంది. తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా అత్యధికంగా పోడు రైతులు ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే 50 వేల మందికి పట్టాలు ఇవ్వనుంది. ఇందుకోసం పాస్ పుస్తకాలను సిద్ధం చేసింది.

| మండలం | పంచాయతీలు | సాగు విస్తీర్ణం |
|---|---|---|
| ఆళ్లపల్లి | 11 | 13,622.31 |
| అన్నపురెడ్డిపల్లి | 09 | 1676.16 |
| అశ్వాపురం | 18 | 5611.01 |
| అశ్వారావుపేట | 20 | 9919.32 |
| బూర్గంపాడు | 11 | 5722.15 |
| చంద్రుగొండ | 08 | 1245.09 |
| చర్ల | 18 | 5498.36 |
| చుంచుపల్లి | 02 | 79.05 |
| దమ్మపేట | 14 | 2455.30 |
| దుమ్ముగూడెం | 23 | 10712.06 |
| గుండాల | 11 | 17926.05 |
| జూలూరుపాడు | 12 | 4826.40 |
| కరకగూడెం | 15 | 5293.20 |
| లక్ష్మీదేవిపల్లి | 17 | 6574.08 |
| మణుగూరు | 11 | 1646.10 |
| పాల్వంచ | 18 | 10520.08 |
| పినపాక | 14 | 2616.37 |
| సుజాతనగర్ | 08 | 2467.32 |
| టేకులపల్లి | 28 | 18,915.37 |
| ఇల్లెందు | 27 | 17,673.00 |
| మొత్తం | 313 | 1,51,195.00 |

**– జిల్లాలో 50,595 మంది రైతులకు పట్టాలు**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా అటవీ ప్రాంతం ఉన్న జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఈ జిల్లాలో 1,95,195 ఎకరాల్లో అటవీ భూమి రైతుల సాగులో ఉందని సర్వేలో తేలింది. అడవిని నమ్ముకొని జీవిస్తున్న రైతులు ఎంతో కాలంగా పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి సమస్యకు చెక్ పెట్టేందుకు సీఎం కేసీఆర్ పూనుకున్నారు. గిరిజన ప్రాంతంలో ఎమ్మెల్యేలు, మంత్రుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని సీఎం కేసీఆర్ పోడు భూములపై సబ్ కమిటీని వేసి ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా 140 జీవోను తీసుకొచ్చి పోడు భూములకు పట్టాలిచ్చే కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలోనే అత్యధికంగా భద్రాద్రి జిల్లాలో గిరిజన రైతులు ఉన్నట్లు రికార్డులు కూడా ఉన్నాయి. మొత్తంగా 1,51,195 ఎకరాల్లో పోడు సాగు జరుగుతున్నట్లు గుర్తించిన అధికారులు మొత్తం 50 వేల మంది రైతులకు పట్టాలు ఇచ్చేందుకు పాస్‌పుస్తకాలను సిద్ధం చేసింది. ప్రతీ రైతుకు తెలంగాణ సర్కార్ పంట పెట్టుబడి సాయం అందిస్తుంది. ఐదేళ్లుగా పోడు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా రైతుబంధు అందజేస్తుంది. ఇందులో భాగంగా కొత్తగా పోడు పట్టాలు అందుకునే రైతులకు ఈ వానాకాలం పంటకు రైతుబంధు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. దీంతో గిరిజన రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. పోడు రైతులకు అన్ని విధాలా ఆదుకుంటూనే అడవిని కాపాడేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటుంది. భవిష్యత్తులో అటవీ భూముల జోలికి వెళ్లకూడదని గిరిజనులు కూడా సూత్రప్రాయంగా అంగీకారానికి వచ్చారు.

**– జిల్లాలో 1,51,195 ఎకరాలకు పట్టాలు సిద్ధం**

జిల్లాలో మొత్తం 50,595 మంది రైతులకు గాను 1,51,195 ఎకరాలకు సంబంధించి పట్టాలు సిద్ధం చేశారు. అయితే నియోజకవర్గం నుంచి 500 మంది లబ్దిదారుల చొప్పున మొత్తం 2500 మంది లబ్దిదారులకు శుక్రవారం నాడు మంత్రుల చేతుల మీదుగా పోడు పట్టాలు ఇప్పించనున్నారు. ఆ తర్వాత మండలాల వారీగా, పంచాయతీల వారీగా పోడు రైతులకు పట్టాలు ఇస్తారు.

**– నేడు ఇద్దరు మంత్రుల చేతుల మీదుగా లబ్దిదారులకు పట్టాలు అందజేత**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోడు పట్టాలు పంపిణీకి అన్ని ఏర్పాట్లు సిద్ధమైనట్లు కలెక్టర్ అనుదీప్ తెలిపారు. గురువారం పాల్వంచ మండలంలోని సుగుణా గార్డెన్స్‌లో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... 30వ తేదీ శుక్రవారం నాడు పోటు పట్టాలు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి హరీష్‌రావు, జిల్లాకు చెందిన పార్లమెంట్, శాసనమండలి, శాసనభ్యులు పాల్గొంటున్నట్లు తెలిపారు. నియోజక వర్గానికి 500 చొప్పున మొత్తం 250 మంది లబ్దిదారులకు శుక్రవారం పోడు పట్టాలు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. జిల్లా మొత్తం మీద 50,595 మంది లబ్దిదారులకు పోడు పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్ని నియోజకవర్గాల పరిధిలోని గ్రామాల నుంచి లబ్దిదారులకు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన వివరించారు. పోడు పట్టాలు పంపిణీకి సంబంధించి ఏర్పాట్లు పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించినట్లు చెప్పారు. పోడు పట్టాలు తీసుకోనున్న లబ్దిదారులను గ్రామస్థాయి నుంచి మొబలైజ్ చేయాలని, లబ్దిదారులను తరలించేందుకు పక్కా ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎంపీవో, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుంచి పోడు పట్టాలు తీసుకోనున్న లబ్దిదారులను మొబలైజ్ చేయాలని చెప్పారు. ఆయా గ్రామాలకు సంబంధించిన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కార్యదర్శులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జెడ్పీ సీఈవోకు సూచించారు. ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేయాలని ఉద్యాన అధికారికి సూచించారు. పట్టాలు జారీలో క్రమ పద్ధతి పాటించాలని, రద్దీ లేకుండా పటిష్ట చర్రయలు చేపట్టాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పోడు పట్టా పంపిణీ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. లబ్దిదారులు క్యూ పాటించేందుకు వీలుగా బారికేడింగ్ ఏర్పాటుతో పాటు నియోజకవర్గాల వారిగా మండలాల కౌంటర్లు, సైనేజీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, ఉద్యాన అధికారి మరియన్న, జెడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో రమాకాంత్, డీసీవో వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, ఆర్‌అండ్‌బీ డీఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఏవో గన్యా, పాల్వంచ తహసీల్దార్ రంగా ప్రసాద్ ఉన్నారు.

## అధికారులకు 'సంజీవని' బాధితుల గోడుపట్టదా..?

(మొదటి పేజీ తరువాయి..)

తీసుకొని ఆ రికార్డులన్నీ అతనికే ఇచ్చేశారా అంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. రూపాయి రూపాయి కూడబెట్టి దాచుకున్న డబ్బులను గద్దలా వచ్చి ఎత్తుకెళ్లిన వ్యక్తి జాడ ఇంకా అధికారులకు దొరకలేదా... పోలీసులకు ఫిర్యాదు చేశాము... కోర్టులో కూడా పిటీషన్ వేశాము... అయినా ఎవరు స్పందించడం లేదు. సుమారు 15 సంవత్సరాలు కావస్తున్నా సంజీవని చిట్‌ఫండ్ యజమాని ఎక్కడున్నాడు.. ఏం చేస్తున్నాడో అధికారులు ఎందుకు తెలుసుకోలేక పోయారు. అంటే ముడపులు తీసుకొని అధికారులే సదరు వ్యక్తికి ఈ రికార్డులను ఇచ్చేసి ఉంటారా... రికార్డుల ఆధారంగా ఎవరికి ఎంత డబ్బులు ఇవ్వాలి, అసలు ఎంత మంది బాధితులు ఉన్నారో విషయం బయటికి రాకుండా ఉండేందుకే ఇలా చేసి ఉంటారంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. ఇన్ని సంవత్సరాలు అయినా ఈ కేసు కొలిక్కి రాలేదని, అధికారులు ఇంత మంది ఉన్నా కానీ బాధితులకు ఎందుకు న్యాయం జరగడం లేదంటూ ప్రశ్నిస్తున్నారు. తమ డబ్బులు పోయినా కానీ ఆ బిల్డింగ్ ఉందిలే అనుకొని ధీమాగా ఉన్న తరుణంలో ఎవరో ఎక్కడి నుంచో వచ్చి కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకున్నాము... ఈ బిల్డింగ్ మాదేనని పనులు చేయించడంతో బాధితులు మరింత ఆందోళన చెందుతున్నారు. అసలు సంజీవని బాధితులకు న్యాయం జరుగుతుందా... అధికారులు తమకు న్యాయం జరిగేలా చేస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు.

**– సంజీవని బిల్డింగ్ నుంచి తీసుకెళ్లిన రికార్డులు ఎక్కడున్నాయ్...**

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని ప్యూన్‌బస్తీలో ప్రధాన రహదారి పక్కన ఉన్న సంజీవని చిట్‌ఫండ్ కంపెనీ భవనం సీజ్ చేసిన సమయంలో అందులోని రికార్డులను ఎవరు తీసుకెళ్లారు... ఎక్కడ భద్రపర్చారు... అంటూ బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఆ సమయంలో ఎవరైతే సీజ్ చేశారో వారే తీసుకెళ్లి ఉంటారని... కానీ అవి ఇప్పుడు ఎక్కడ భద్రపర్చారు. లేదా అధికారులు డబ్బులు తీసుకొని వాటిని కాల్చివేశారా అంటూ బాధితులు ఆవేదన చెందుతున్నారు. సంజీవని చిట్‌ఫండ్ కంపెనీ రికార్డులు దొరికితే అసలు వాస్తవాలు బయటపడతాయని, ఎంత మందికి డబ్బులు ఇవ్వాలి, ఎంత మంది బాధితులు ఉన్నారు, ఆ బిల్డింగ్‌ను వేలం వేయగా వచ్చే డబ్బులు బాధితులందరికీ సరిపోతాయా లేదా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. అయితే సదరు బిల్డింగ్ వివాదం కోర్టులో ఉండగా ఖమ్మంకు చెందిన వ్యక్తి ఎలా ఆ బిల్డింగ్ పనులు చేయిస్తాడు... బాధితులకు భరోసాగా ఉన్న ఆ బిల్డింగ్‌ను ఆక్రమించుకొని పనులు చేయిస్తుంటే అధికారులు ఎలా చూస్తు ఊరుకుంటారని ఆరోపిస్తున్నారు.

**– సంజీవని యజమాని జాడ దొరకదా..?**

'సంజీవని' యజమాని చిట్టీ డబ్బులు అంతా తీసుకొని పారిపోయిన తర్వాత నుంచి ఇప్పటి వరకు సుమారు 15 సంవత్సరాలు అవుతోంది. అయితే ఇన్ని సంవత్సరాలుగా సదరు రక్షక భటులు ఎందుకు పట్టుకోలేక పోయారు... అధికారులు కూడా ఇన్ని సంవత్సరాలు అయిందిలే ఇక దాని ఊసు కూడా అందరూ మర్చిపోయి ఉంటారు... ఎవరి పనిలో వారు పడి మొత్తం మర్చిపోయి ఉంటారులే అనుకొని ఆ వివాదాన్ని మరుగున పడేసి ఉంటారేమో అందుకే పదిహేను సంవత్సరాలు అవుతున్నా పట్టించుకోకపోవడంతో బాధితులు పలు రకాలుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంటే సంజీవని యజమాని తెలంగాణ రాష్ట్రంలో ఏ మూలన కూడా లేడా... లేదా దేశం విడిచి పారిపోయాడా.. ఎక్కడికి వెళ్లినా పట్టుకునే సత్తా అధికారులకు కూడా ఉన్నా కానీ ఎందుకు చొరవ చూపడం లేదు... అంటే బాధితులు కూడా ఎంతోకొంత ముట్టజెప్తే కానీ తమ కేసును పట్టించుకోరా అంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. లేక అధికారులే డబ్బులు తీసుకొని దాచిపెట్టి ఉంటారేమోనని చెప్పుకుంటున్నారు.

**– మా డబ్బులన్ని ఎత్తుకెళ్లాడు : ఆంజనేయులు, ప్యూన్‌బస్తీ, బాధితుడు**

అప్పట్లో లక్ష రూపాయలు అంటే కోటి రూపాయలు ఉన్నంత విలువ. అందుకే తమ వృద్ధాప్యంలో డబ్బులు పనికొస్తాయిలే అనుకొని చిట్టీ వేశాను. నేను కూడా కంపెనీ గురించి తెలుసుకొని లక్ష రూపాయలు చిట్టీ వేశాను. ఇంకా నాలుగు నెలలు కట్టాల్సి ఉంది. నాలుగు నెలలు కడితే నాకు లక్షరూపాయలు వచ్చేది. కానీ అప్పటికే మా డబ్బులు తీసుకొని పారిపోయాడు. ఇది జరిగి చాలా రోజులవుతుంది. చిట్టీలు కట్టిన రశీదులు అన్ని ఉన్నాయి. అదికారులకు చెప్పినా ఎవరు పట్టించుకోకపోవడంతో మాకు న్యాయం కోసం తిరిగే ఓపిక కూడా నశించింది. ఆశలు వదుకున్న తరుణంలో 'వార్తా' పత్రిక అండగా నిలిచింది. న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం.

**– మమ్మల్ని మోసం చేస్తాడని అనుకోలేదు : సారయ్య, బాధితుడు**

నేను లక్ష రూపాయలకు చిట్టీ వేశాను. మా డబ్బులు తీసుకొని పారిపోయాడని తెలిసిన తర్వాత అందరి చుట్టూ తిరిగాము. సదరు వ్యక్తి ఇంటి చుట్టూ కూడా తిరిగాము. ఆయన కుటుంబ సభ్యులను బ్రతిమాలాము. చిట్టీ కట్టినట్లు మాకు ఎలాంటి రశీదులు ఇవ్వలేదు. మమ్మల్ని ఇంతలా మోసం చేస్తాడని అనుకోలేదు. కష్టపడి పనిచేసుకొని చిట్టీలు కట్టాము. అప్పట్లో సింగరేణి ఉద్యోగం చేసుకుంటూ డబ్బులు జమ చేయాలని అనుకున్నాం. మా కస్టార్జితం అంతా దోచుకెళ్లాడు. ఈ విషయం కోర్టులో ఉండగానే ఎవరో వచ్చి బిల్డింగ్ కట్టిస్తున్నారు. వెంటనే అధికారులు ఆ పనులను ఆపకపోతే బాధితులంతా ఏకమై పోరాటాలు చేస్తాం. ఆ బిల్డింగ్‌ను అమ్మి వచ్చిన డబ్బులు మా అందరికీ పంచాల్సిందే.

**– నేను అక్కడే పనిచేశాను... చిట్టీ కూడా వేశాను: ఓ బాధితురాలు**

నేను సంజీవని చిట్‌పండ్ కంపెనీలో పనిచేశాను. రోజు ఉదయమే వెళ్లి మూడు ఫోర్‌లు అంతా తుడిసి, కుర్చీలు వేసి, వాటర్ ఉందా లేదా అని చూసి వచ్చేయడమే నా పని. ఆ తర్వాత మళ్లీ ఆఫీస్‌కు వెళ్తాను. నా జీతం డబ్బులకు అక్కడే ఒక లక్ష చిట్టీ వేసుకున్నాను. జీతం డబ్బులను జమ చేసి ఒకేసారి తీసుకుందామని అనుకున్నా. రోజులానే ఆ రోజు కూడా పనికి వెళ్లి వచ్చేశాను. మళ్లీ 11 గంటలకు వెళ్లే సరికి బిల్డింగ్ దగ్గర పోలీసులు ఉన్నారు. నేను షాక్ అయ్యాను. అసలు విషయం తెలుసుకొని నిర్ఘాంత పోయాను. నా చిట్టీ డబ్బులతో పాటు నా జీతం డబ్బులు కూడా ఇవ్వకుండా పారిపోయాడు. లబోదిబో మన్నా న్యాయం జరగలేదు. 2007లో బిల్డింగ్‌కు తాళం వేశారు. అయితే ఇప్పుడు మళ్లీ ఎవరో వచ్చి బిల్డింగ్ పనులు చేయిస్తున్నారు. మాకు న్యాయం జరిగేంత వరకు బిల్డింగ్ పనులు చేయకూడదు.

# తొమ్మిదేళ్ల కుటుంబ పాలనకు చమరగీతం పాడేందుకే భట్టి పాదయాత్ర

**- 2న జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపు- విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవి**

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : తొమ్మిదేళ్ల కుటుంబ పాలన నుంచి రాష్ట్ర విముక్తి కలిగించి రాష్ట్రాన్ని బహుమతిగా సోనియాగాంధీకి ఇచ్చి కళల సాకారం కోసం ఇందిరమ్మ రాజ్యం స్థాపించడం కోసమే భట్టి విక్రమార్క పాదయాత్ర నిర్వహిస్తున్నారని ఇల్లెందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రవి అన్నారు. గురువారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్చి 15న ప్రారంభమైన భట్టి విక్రమార్క పాదయాత్ర ఇప్పటి వరకు 1125 కిలోమీటర్లు కొనసాగిందని తెలిపారు. రెండు రోజుల క్రితం ఖమ్మం ఉమ్మడి జిల్లా పాలేరు నియోజకవర్గంలోకి ప్రవేశించిందన్నారు. ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు ఇల్లెందు నియోజవకరగనంలోని కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారని తెలిపారు. ఈ సుదీర్ఘ పాదయాత్రలో వివిధ వర్గాల సమస్యలు అధ్యయనం చేసి ప్రభుత్వం



వారి పట్ల ఏ విధంగా నిరంకుశంగా వ్యవహరిస్తుందో బట్టబయలు చేశారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పారనటట అధికారంలోకి రావడం ద్వారా ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు చేకూరుతాయో తెలిపారని అన్నారు. వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రెండు లక్షల రుణమాఫీ, కైలుదారులకు కూడా రైతుబంధు, గృహ సముదాయ నిర్మాణాలకు రూ.ఐదు లక్షలు, తక్కువ ధరకే గ్యాస్, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులకు గిట్టుబాటు ధర, ఇలా అనేక ప్రయోజనాలు ప్రజలకు చేకూర్చేందుకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. తొమ్మిది సంవత్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు బిచ్చగాళ్లుగా మారారని, వారి కుటుంబ సభ్యులు మాత్రం రాజభోగాలు అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ప్రకటించిన ఏ ఒక్క సంక్షేమ పథకం సంపూర్ణ స్థాయిలో అమలు కాకపోవడం వలన ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భట్టి పాదయాత్ర ముగింపు సందర్భంగా జులై రెండున ఖమ్మంలో జరిగే సభకు ఇల్లెందు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండలాలకు రవాణా, ఇతర అంశాలపై చర్చించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఇల్లెందు ఏరియాలో 117 శాతం బొగ్గు ఉత్పత్తి

**- విలేకరుల సమావేశంలో జీఎం వెల్లడి**



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో జూన్ నెలలో 117 శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూన్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను వెల్లడించారు. జూన్-2023 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.15 లక్షల టన్నులకు గాను, 2.52 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తంలో 117 శాతం ఉత్పత్తి చేశామని తెలిపారు. 1.35 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.29 లక్షల టన్నుల బొగ్గు రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌సిహెచ్‌పి ద్వారా 1.12 లక్షల టన్నులు, మొత్తం 2.76 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. జూన్ నెలలో 37 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని వివరించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు, ఉద్యోగులను, సూపర్వైజర్లను జీఎం ప్రత్యేకంగా అభినందించారు. విలేకరుల సమావేశంలో ఎస్వోటుజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీవైపీఎం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందుతున్న జీఎంలకు సన్మానం



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయంలో జీఎం పర్సనల్, జీఎం సర్వే గా పనిచేస్తూ ఈనెలలో ఉద్యోగ విరమణ చేయనున్న కుమార్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డిలను గురువారం ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం జాన్ ఆనంద్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎస్వోటుజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, ఏజీఎం ఐఈడి ఎం.గిరిధరరావు, ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, డీజీఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర, డీవైజీఎం కె.విజయ్‌భాస్కర్, డీజీఎం వర్క్‌షాపు విజయశేఖర్‌బాబు, ఎస్ఈ పర్చేజ్ దిలీప్‌కుమార్, ఎస్ఈ సివిల్ రవికుమార్, ఏరియా సర్వే అధికారి బాలాజీనాయుడు, పర్యావరణ అధికారి ధనుంజయరెడ్డి, ఐటీ మేనేజర్ ఆర్.సుధాకర్‌లు పాల్గొన్నారు.

## త్యాగాలకు ప్రతీక బక్రీద్





ఇల్లెందు, ప్రభాతవార్త : త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ పండుగను ఇల్లెందు పట్టణంలో గురువారం ఆనందంగా ముస్లిం సోదరులు జరుపుకున్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని పలు ఈద్గాల్లో ప్రత్యేక నమాజ్‌లు చేశారు. మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. కమీషనర్ అంకుషావలి, వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్‌లు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సాయిచంద్ మృతికి నివాళులు

నకిరేకల్, జూన్ 29 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ ఛైర్మన్, కవి గాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు వేద సాయిచంద్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరం అని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సాయిచంద్ మృతి పట్ల నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## తాళ్ళగూడెంలో మహా అన్నదానం



కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త: తాళ్ళగూడెం గ్రామంలో లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో తొలి ఏకాదశి పండుగనుపురస్కరించుకుని గురువారం మహా అన్నదానం నిర్వహించారు.ఆలయంలో ప్రత్యేక పూజలను సాంప్రదాయ బద్ధంగా భక్తి శ్రద్దలతో నిర్వహించిన అనంతరం మహాదానం నిర్వహిం చారు. ఆలయ కమిటీకి చెందిన పుచ్చకాయల వెంకటేశ్వర్లు,పుచ్చకాయల కృష్ణయాదవ్, పుచ్చకాయల బాబు,పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఏఈ చిప్పలపల్లి వెంకటేశ్వర్లు అన్నదానంను ప్రారంభించారు. భక్తులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ అభివృద్ధికి అఖిల భారత యాదవ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నర్సయ్య, చిలకల రామ నర్సయ్య బ్రదర్స్ రూ.2,00,116లు,ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బొందెల సత్యనారాయణ రూ.1,00,116లు,గణేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారి గణేష్‌లు ఆలయ అభివృద్ధికి విరాళంను అందించినందుకు ఆలయ కమిటీ,భక్తులు,గ్రామస్తులు వారిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి, వీరనారాయణ, పుచ్చకాయల వంశీ,ముత్యం,రామకృష్ణ,వంకాయలపాటి ప్రసాద్,వెంకటేష్, శ్రీను,పెరుగు అచ్చయ్య,ఎట్రోయిన నాగేశ్వరావు,శేఖర్ పాల్గొన్నారు.

## ముచ్చర్లలో ఉపాధి పనులు పరిశీలన

కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త : కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీలో జరిగిన ఉపాధి



హామీ పథకం పనులను సామాజిక తనిఖీ బృందం సభ్యులు గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, సోషల్ ఆడిట్ రమేష్, డీఆర్పీ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

**సొసైటీ కార్యాలయంలో అందుబాటులో విత్తనాలు**

కామేపల్లి సొసైటీ కార్యాలయంలో జనుముల 35బస్తాలు, జీలుగులు 100 బస్తాలు అందుబాటులో ఉన్నాయని సొసైటీ అధ్యక్షులు తీర్థాల చిదంబరరావు, సీఈవో గాదె నాగయ్యలు గురువారం తెలిపారు.విత్తనాలు కావాల్సిన రైతులు భూమి పట్టా పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ తీసుకొని ఏఈవోల వద్ద టోకెన్ తీసుకొని సొసైటీ కార్యాలయంకు రావాలని వారు కోరారు.

## ఉద్యోగ విరమణ రోజునే టెర్మినల్ బెనిఫిట్స్ అందజేత : జీఎం



ఇల్లెందు, ప్రభాతవార్త : ఉద్యోగ విరమణ పొందిన రోజే ఉద్యోగులకు టెర్మినల్ బెనిఫిట్స్ అందజేస్తున్నామని ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ తెలిపారు. సివిల్ విభాగంలో జనరల్ మజ్దూర్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన నాగమణి గురువారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె రావాల్సిన బెనిఫిట్స్ గ్రాట్యూవిటి, సీఎంపీఎఫ్, పెన్షన్ ఆర్డర్, ఎఫ్‌బిఐఎస్ మొత్తం జీఎం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ విభాగాలలో పని చేశారని, వారి సేవలు మరువలేనివని, అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. రిటైర్మెంట్ రోజునే వారికి రావాల్సిన బెనిఫిట్స్ అందేలా కృషి చేసిన పర్సనల్ విభాగ అధికారులకు, ఉద్యోగులను జీఎం అభినందించారు. కార్యక్రమంలో ఎస్వోటుజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పి.శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎస్ఈ సివిల్ రవికుమార్, ఈఈ సివిల్ వెంకటేశం, సీనియర్ పర్సనల్ అధికారి సాయిస్వరూప్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన దైద

నకిరేకల్, జూన్ 29 ప్రభాతవార్త : బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు గురువారం నకిరేకల్‌లో ఘనంగా నిర్వహించారు. పట్టణ శివారులోని వాసవి నగర్‌లోని ఈద్గా వద్ద భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సర్వర్‌మియా, యూసుఫ్, అబ్దుల్ మజీద్, చెనగోని రాజశేఖర్, నర్సింగ్ మహేష్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, దైద సురేష్, మహేష్,సాయి, మధు, చంద్రయ్య, ప్రభు, వెంకటేష్ ఉన్నారు.

# 2న జరిగే జన గర్జన సభను జయప్రదం చేయండి



**దమ్మపేట ఏజెన్సీ,జూన్ 29, ప్రభాతవార్త:** సీఎల్పీ లీడర్. మధిర నియోజకవర్గ శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క పీపుల్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా జూలై 2న ఖమ్మంలో నిర్వహించే తెలంగాణ జన గర్జన భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క ప్రతి ఇంటి గడప తొక్కుతూ, ప్రతి గుండెను పలకరిస్తూ మహిళలను, యువతను, రైతులు, కల్లుగీత కార్మికులు, మత్స్య కారులు, గొల్ల కురమలు, చిరు వ్యాపారస్థులు, చేనేత కార్మికులను, వృద్ధులను పలకరిస్తూ వారి కష్ట నష్టాలను తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇస్తూ జూలై 2న జరిగే బహిరంగ సభలో మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ, పార్టీ అతిరథ మహారథుల పాల్గొంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయాలని పిలుపుచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రుగొండ జెడ్పిటీసీ కొనకళ్ల వెంకటరెడ్డి, సుంఖవల్లి వీరభద్రరావు, పేటేటి నర్సింహారావు, తాంత్ర బుచ్చిబాబు, సత్యనారాయణ. చౌదరి, నల్లమోతు రమణ, చెరుకూరి రవి, మాజీ ఎంపీపీ పానుగంటి సత్యం, మాజీ సర్పంచ్ బత్తుల వెంకట రామారావు, జల్లిపల్లి కిషోర్, పద్దం వినోద్, అంతటి రామకృష్ణ, బొర్రా సురేష్, ఇనపనూరి రాంబాబు, చెల్లా రమేష్, మనోహర్, గాదెగోని జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహశీలికి కన్నీటి వీడ్కోలు -కంచర్ల అశోక్‌రెడ్డి

**మోత్కూరు, ప్రభాతవార్త :** గాయకుడు, నాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ సాయిచంద్ హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మోత్కూరు సింగిల్ విండో ఛైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి అన్నారు. గురువారం సాయిచంద్ పార్థివదేహానికి పూలమాల మాల వేసి నివాళులర్పించారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ .. తన గళంతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఉద్యమకారుడు ఆత్మీయ సోదరుడి అకాల రమణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సాయిచంద్ కుటుంబసభ్యులకు ఆ దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## వెండి కలశాల తయారీకి నగదు అందజేత



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారికి దేవస్థానానికి ఆరు వెండి కలశాల తయారీ నిమిత్తం యాదగిరిగుట్టకు చెందిన గౌలికార్ నరోజీ జ్ఞాపకార్థం గౌలీకార్ శ్యాంలాల్ రూ.2.51 లక్షల నగదును దేవస్థాన సహాయ కార్యనిర్వహణాధికారి రఘుబాబుకు అందజేశారు. గురువారం శ్రీస్వామి వారి దర్శనార్థం కుటుంబసమేతంగా విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. ఆలయ అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి సేవలో ప్రముఖులు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై కొలువైన స్వయంభు శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారిని గురువారం ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో అడిషనల్ డీజీపీలు రాజేష్‌కురానా ఐపీఎస్, గరీమ భాట్‌నగర్ ఐపీఎస్ కలిసి దర్శించుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మహిళా కమీషనర్ ఛైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, వరంగల్ జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ గండ్ర జ్యోతి, జాతీయ సంచార జాతుల అభివృద్ధి, సంక్షేమ బోర్డు సభ్యుడు తురక నరసింహాలు విరివిగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా వీరంతా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## లంకాలపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట ఏజెన్సీ,జూన్ 29, ప్రభాతవార్త:** దమ్మపేట మండలం, లంకాలపల్లి గ్రామంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లంకాలపల్లి రైతుల భూములు సీతారామ కాలువ అవతల వైపు ఉండటంతో ఆ కాలువను దాటే అవకాశం లేదని, దానికి ఒక వంతెన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మెచ్చాను గ్రామస్థులు కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఐబి శాఖ ఇఇ సురేష్‌ను ఫోన్ ద్వారా సంప్రదించి లంకాలపల్లి సీతారామ కాలువ పై వంతెన నిర్మించడానికి అంచనా వేసి తనకు తెలియజేయాలని ఎమ్మెల్యే కోరారు. అదే గ్రామంలో కిడ్నీ సంబధిత వ్యాధితో బాధపడుతున్న అమ్మోజీని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. గతంలో ఆమెను జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు మెరుగైన వైద్యం కోసం ఓ వైద్యశాలకు పంపిచడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు,సోడెం గంగరాజు, భరత్,, కాక వెంకటేశ్వర్లు, అశోక్, తదితర నాయకులు , కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో స్వాతి నక్షత్ర పూజలు



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయంలో లక్ష పుష్పార్చనను అర్చక స్వాములు వైభవోపేతంగా నిర్వహంచారు. లక్ష పుష్పార్చన పూజలను మాసంలో శుద్ధ ఏకాదశి, బహుళ ఏకాదని రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. స్వామి వారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం పురస్కరించుకుని భక్తులు స్వామి వారి కొండ చుట్టూ కాలినడకన అత్యంత భక్తి శ్రద్ధలతో నడిచి గిరి ప్రదక్షిణ పూర్తి చేసిన అనంతరం స్వామివారిని దర్శించుకుంటారు. ఈ స్వాతి నక్షత్రం రోజు స్వామి వారిని కొండ చుట్టూ ప్రదక్షణ చేసే భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరుతాయని గ్రహపీడలు, ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయని ప్రగాఢ నమ్మకం. కావున గురువారం భక్తులు అధిక సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షణ చేసుకుని స్వామి వారిని దర్శించుకున్నారు.




## కాంగ్రెస్ విజయానికి కదలిరావాలి

**అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త** త్వరలో జరగబోతున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని సీనియర్ రాజకీయ నాయకులు జూపల్లి.రమేష్ పిలుపునిచ్చారు. అశ్వారావుపేట మండలంలోని అచ్యుతాపురం- వినాయకపురం- ఆసుపాక తదితర గ్రామాల్లో ఆయన తన అనుచరులతో పెద్దసంఖ్యలో గురువారం పర్యటించి, వచ్చేనెల 2న ఖమ్మం లో జరుగబోయే పొంగులేటి భారీ బహిరంగ సభకు తరలిరావాలని కార్యకర్తలందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణాకి ప్రత్యేక రాష్ట్రమిచ్చిన పార్టీ కాంగ్రెస్ అని, అందరం అందుకు ఈ నాయకత్వానికి విశ్వాసం చూపించాలన్నారు. మారుమూల గ్రామాల్లో ఇంకా అనేక మౌలిక సదుపాయాల కల్పన అందని ద్రాక్షలా ఉన్నదని, ఎవరో ఒకరిద్దరికి లబ్ధి కలిగే దళితబంధు, డబుల్‌బెడ్‌రూం ఇళ్ళ వంటి పథకాల వల్ల సంపూర్ణ న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రి ఆయ్యాక ఇందిరమ్మ ఇళ్ల మంజూరు సందర్భాన్ని ఒక్కసారి గుర్తుచేసుకోవాలన్నారు. ప్రతీ ఒక్కరూ పార్టీలకతీతంగా ఇందులో లబ్ధిపొందారని, అర్హులైన వారందరూ నూటికి నూరుశాతం ఇళ్ళు నిర్మించుకున్న విషయాన్ని మరచిపోరాదన్నారు. మళ్ళీ అలాంటి పాలనకోసం అందరూ నడుం బిగించాలని, జూపల్లి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, సర్పంచ్ లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే తాటి



**దమ్మపేట ఏజెన్సీ, జూన్ 29, ప్రభాతవార్త:** టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని హదరాబాదులో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం



మర్యాధపూర్వకంగా శాలువాతో సత్కరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి ప్రసాదాన్ని ఆయనకు అందజేశారు. అలాగే మాజీ కేంద్ర మంత్రి రేణుకా చౌదరినిమాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాధపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి ప్రసాదాన్ని ఈకార్యక్రమంలో చంద్రుగొండ జెడ్పిటీసీ కొనకళ్ల వెంకటరెడ్డి, సుంఖవల్లి వీరభద్రరావు, పేటేటి నర్సింహారావు, తాంత్ర బుచ్చిబాబు, సత్యనారాయణ. చౌదరి, నల్లమోతు రమణ, చెరుకూరి రవి, మాజీ ఎంపీపీ పానుగంటి సత్యం, మాజీ సర్పంచ్ బత్తుల వెంకట రామారావు, జల్లిపల్లి కిషోర్, పద్దం వినోద్, అంతటి రామకృష్ణ, బొర్రా సురేష్, ఇనపనూరి రాంబాబు, చెల్లా రమేష్, మనోహర్, గాదెగోని జగదీష్, పాల్గొన్నారు.

## రాతి గుండెలను కరిగించిన కళాకారుడు సాయి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** రాతి గుండెలను సైతం కరిగించిన కళాకారుడు సాయి అని, మా అందరి ఆత్మీయుడు చనిపోయాడనే వార్త జీర్ణించుకోలేకపోతున్నామని ఆలేరు మాజీ శాసనసభ్యులు బూదిడ భిక్షమయ్యగౌడ్ అన్నారు. చిన్న వయస్సులోనే చనిపోవడం బాధాకరమని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని ఆయన అన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగ



*గుండాల, జూన్ 29 ప్రభాతవార్త :*
త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండగను ముస్లిం సోదరులు గురువారం మండలంలో ఘణంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతోపాటు కాచనపల్లి మసీదల్లో బక్రీద్ పర్వదినాన్ని పునస్కరించుకొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు అలైబలై చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని ముస్లిం సోదరులు అజ్గర్, సాబీర్, యాకూబ్, అబ్దుల్‌నబీ, రషీద్, సొహైబ్, అక్తర్, అజ్జు, మహమూద్, మౌలిసాబ్, మగ్బుల్, జావీద్, వాజీద్, నయీమ్, ఖదీర్, ఇస్రార్, సుభాని, రోషన్, అఫ్రోస్ తదితరులు పాల్గొన్నారు.

## కుమారుని మరణం తట్టుకోలేక తండ్రి ఆత్మహత్యాయత్నం

*కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:*
కన్న కుమారుడు అనారోగ్య కారణాలతో వారం రోజుల క్రితం మృతి చెందడంతో నాటి నుండి మనస్తాపం చెందుతున్న తండ్రి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నాన్నికి పాల్పడిన సంఘటన కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి... కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న కుమారుడు మరణించడంతో అతని తండ్రి మనస్తాపం చెంది గడ్డి మందు సేవించి ఆత్మహత్యయత్నాన్ని పాల్పడ్డారు.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు గురువారం 108కు తరలించారు.ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాల ద్వారా సమాచారం.

## పుల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన కోరం



*కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:*
రామకృష్ణాపురం గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గండు సాగర్ కుటుంబాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌లు గురువారం గండు పుల్లయ్య మృతి చెందటంతో వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు. పుల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.పుల్లయ్య మృతి తీరని లోటని పేర్కొన్నారు.అధైర్య పడొద్దని అన్నారు.అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ముత్తిబోయిన రామ్మూర్తి, బండి నర్సింహారావు గౌడ్, జి.రవి, గ్రామస్తులు, రాజకియ పక్షాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



*కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:*
బర్లగూడెం గ్రామ పంచాయితీ కొత్తతండాకి చెందిన ఆంగోత్ వెంకటియా మృతి చెందటంతో వారి కుటుంబానికి ఇల్లందు నియోజకవర్గ నాయకులు,జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్ కుమార్ నాయక్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబానికి 50కేజీల బియ్యంను గురువారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మాలోత్ శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ మాలోత్ మున్నా నాయక్, ఉప సర్పంచ్ బానోత్ బాబు, వార్డు మెంబర్ దారావత్ సురేష్,మండల నాయకులు భూక్యా బాలు, బానోత్ చిన్న, దారావత్ సంత్య, మాలోత్ ప్రేమ్‌కుమార్, గ్రామస్తులు రమేష్, బానోత్ రమేష్, ఆంగోత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిచందుకు ఎమ్మెల్యే రాములు నివాళి



*వైరా,జూన్29,ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజాగాయకుడు సాయిచందుకి ఖమ్మం తెలంగాణ భవన్‌లో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కెసిఆర్ ప్రతి మీటింగ్‌లో ప్రజలను ఉర్రూతలూగించే విధంగా ఉత్సాహపరిచే విధంగా తనదైన స్టైల్‌లో ప్రజలను ఆకట్టుకునే విధంగా పాటలు పాడే సాయిచందు అకాల మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌రావు, కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైరనమన్ కూరాకుల నాగభూషణం, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యాన్ని చాటుకున్న ఎమ్మెల్యే



*వైరా,జూన్29,ప్రభాతవార్త:*
బక్రీద్ పండుగ సందర్భంగా నమాజ్, తొలి ఏకాదశి సందర్భంగా వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ పూజా కార్యక్రమం నిర్వహించారు. ముస్లిం సోదరులు బక్రీద్ పండుగ సందర్భంగా మసీద్ రోడ్డులో ఎన్‌విఎస్ గార్డెన్‌లో ముస్లీం సోదరులు, మత పెద్దలతో నమాజ్ చేశారు. అదేవిధంగా తొలి ఏకాదశి సందర్భంగా వైరా రామాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని వైరా నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో భగవంతుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, జిల్లా నాయకులు పసుపులేటి మోహన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, పట్టణ నాయకులు కర్నాటి హనుమంతరావు, మరికంటి శివ, సింగవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



*వైరా,జూన్29,ప్రభాతవార్త:*
వైరా మండలం ఖానాపురం గ్రామంలో బక్రీద్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిఆర్ఎస్‌తోనే అభివృద్ది : ఎమ్మెల్యే భాస్కర్‌రావు

*మిర్యాలగూడ రూరల్, జూన్ 29 ప్రభాతవార్త*
బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ద్వారానే గ్రామాల సమగ్రాభివృద్ది జరుగుతుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. వేములపల్లి మండలం కామేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుసుమ రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే భాస్కర్‌రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ది సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి, జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ చిర్ర మల్లయ్యయాదవ్, నర్సిరెడ్డి, దేవేందర్‌రెడ్డి, వాదపల్లి సోమయ్య, తుమ్మల మంగయ్య, నరేష్, సంతోష్, యాదగిరి, రాంబాబు, మహేష్, శివ, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వాటర్ ప్లాంటుకు మరమ్మత్తులు చేపట్టాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 29*
సింగరేణి మండలంలోని శాంతినగర్,రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలల్లో మౌలిక సమస్యలను పరిష్కరించాలని గిరిజన సంఘ నేతలు భూక్యా వీరభద్రం, అజ్మీర శోభన్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని శాంతినగర్, రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలల్లో గురువారం పరిశీలించి విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని డిమాండ్‌చేసారు. లక్షల రూపాయలు ఖర్చు చేసి విద్యార్ధులకు ఆర్ఓఆర్ వాటర్‌ప్లాంటు ఏర్పాటుచేసి ప్రస్తుతం మరమ్మత్తులకు గురైనా వదిలేసారని ఆరోపించారు.మిషన్ భగీరథ నీరు తాగలేక విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు అదేవిధంగా హాస్టళ్లలో మరుగుదొడ్లు,స్నానపు గదులు దుర్వాసన వస్తున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడని అన్నారు. ఐటిడిఎకు సంబందించి అధికారులు వెంటనే గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన చేపడతామని పేర్కొన్నారు. ఐటిడిఎ అదికారులు ఆశ్రమ పాఠశాలలను తనిఖీచేయాలని కోరారు.

## కోటమైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 29*



సింగరేణి మండలం కోటమైసమ్మ తల్లి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా దేవాదాయ శాఖ ఇవో వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకాదశి రోజున దేవుడ్ని దర్శించు కుంటే సకల శుభాలు జరుగు తాయని నమ్మే భక్తులు భారీగా ఆలయానికి తరలివచ్చారు. ప్రధానంగా ఈ పండుగ రోజున జొన్నలు, బెల్లంతో తయారు చేసిన పేలప్పిండిని తినటం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమాల్లో ఎంపిటిసి మూడు జ్యోతిమోహన్, ఉసిరికాయలపల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్, ఆలయ పూజారి కైలాస శర్మ తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీ సభను జయప్రదం చేయాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 29*
జూలై 2న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పాల్గొనే జనగర్జన సభను జయప్రదం చేయాలని మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్ ,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల కోరారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ జూలై 2న జరిగే భారీ సభకు మండలం నుండి పదివేలమందినితరలించే విధంగాకార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు మార్పుకోరుతున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ. 2లక్షల ఋణమాఫీతో పాటు విద్య, వైద్యాపరంగా ఎన్నో సదుపాయాలు సమకూర్చేందుకు ప్రణాళిక సిద్ధం చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఈసాల ఛాయాదేవి, ఎంపిటిసి పార్వతి, ఎస్‌టి సెల్ మండల అద్యక్షులు వాంకుడోతు గోపాల్, నాయకులు దారావత భద్రునాయక్, సురేందర్ మణియార్, గడ్డం వెంకటేశ్వర్లు, పోలగాని శ్రీనివాసరావు, తాడ్వాయి రాములు, ఓం ప్రకాష్ బూబ్, గోవర్ధన్, గుండ్ల జగన్నాధం, తదితరులు పాల్గొన్నారు.

# సాయిచంద్ హఠాన్మరణంతో తల్లాడలో విషాదం

### మలిదశ ఉద్యమంలో సాయిచంద్‌కు తల్లాడతో పరిచయం

తల్లాడ, జూన్ 29 (ప్రభాతవార్త)

మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన గాత్రంతో ఎంతో మందిని ఉత్తేజపరిచిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, గాయకుడు అయిన సాయిచంద్ మరణంతో తల్లాడలో విషదం నెలకొంది. మలిదశ ఉద్యమంలో తల్లాడలో తెలంగాణ ప్రభావం తక్కువగా ఉండగా, భద్రాద్రిని ఆంధ్రాలో కలపటం కోసం శ్రీకృష్ణ కమిటీ నివేదిక నేపథ్యంలో 2014 ఫిబ్రవరి నెలలో అప్పటి తెలంగాణ విద్యార్థి విభాగం నాయకులు పిడమర్తి రవి, షేక్ హుస్సేన్ అప్పటి రెవెన్యూ ఉద్యోగుల జేఏసి చైర్మన్ కూరపాటి రంగారావు ఆధ్వర్యంలో తల్లాడలో భద్రాద్రి



మాదే.. తెలంగాణ మాదే... అంటూ ధూం.. ధాం.. ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమంలో సాయిచంద్, మిట్టపల్లి సురేందర్, ఏపూరి సోమన్న, భిక్షపతిలు హాజరై తల్లాడలో కూడా తమ ఆటపాటల ద్వారా తెలంగాణ వాదాన్ని కొంత మేరకు ముందుకు తీసుకువెళ్ళారు. ఆనాడు మిట్టపల్లి సురేందర్ వ్రాసిన రాతి బొమ్మల్లో కొలువైన శివుడు అనే పాటను పాడగా ఆహుతులను ఎంతో ఆలోచింపజేసింది. మలిదశ ఉద్యమంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని తెలంగాణ ప్రభావం నామమాత్రంగా ఉండగా అందులో తల్లాడ చైతన్యవంతమైన మండలం కావడంతో పెద్దగా తెలంగాణ ప్రభావం చూపలేదు. దీంతో కవులు, కళాకారులు తమ ఆట పాటల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని ఎందుకు బలపరచాలో కళ్ళకు కట్టినట్లు చైతన్యం కల్పించడటంతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోశారు. ఇలాంటి తరుణంలో సాయిచంద్ ఆకస్మిక మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ ఉద్యమ నాయకులు మోదుగు ఆశీర్వాదం, షేక్ హుస్సేన్‌లు ఆవేదన వ్యకతం చేశారు.

## అయోధ్య రామరథ శోభాయాత్ర

పెనుబల్లి రూరల్, జూన్ 29,(ప్రభాతవార్త):

పెనుబల్లి శ్రీ కోదండ రామాలయం నుండి గురువారం తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా అయోధ్య రామరథం శోభాయాత్ర భక్తి శ్రద్ధలతో, రామనామ జపంతో జరిగింది. అయోధ్య నుండి ప్రారంభమైన రామరథం గ్రామాలలో శోభా యాత్ర నిర్వహిస్తూ తొలి ఏకాదశి పర్వదినం రోజున పెనుబల్లి శ్రీ కోదండ రామాలయం వద్దకు చేరుకుంది. రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొమ్ము నృత్యాలతో, మంగళ వాయిద్యాలతో అయోధ్య రామరథాన్ని ఊరేగింపు పెనుబల్లి పుర వీధులలో శోభా యాత్ర నిర్వహించారు. రామ రథం వస్తుందని తెలియడంతో గ్రామంలోని భక్తులందరూ రోడ్డుపై ముగ్గులు వేసి రామ రథానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రామాలయ అర్చకులు, శ్రీరంగం శ్రీనివాసాచార్యులు, రామాలయ కమిటీ సభ్యులు వేముల కామేశ్వరరావు, బోద శ్రీనివాసరావు, పల్లూరి నరేష్, బీపి వెంకటేశ్వర్లు, వంగా చెన్నారావు, వేముల బాబురావు ,గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, జూన్ 29, (ప్రభాతవార్త):

ముస్లీంల పవిత్ర బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా వద్ద గురువారం నిర్వహించిన ప్రార్థనల్లో ముస్లీం సోదర, సోదరీమణులతో కలిసి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు. త్యాగం, బలిదానానికి బక్రీద్ పండుగ ప్రతీక అని అన్నారు. ముస్లీంలు ఈ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపు కుంటారని, జీవితంలో ఎదురయ్యే సమస్యలను లెక్క చేయకుండా దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవించాలని ముస్లీం సోదర, సోదరీమణులకు అల్లా అండగా ఉంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కెజ రఫి, మల్లూరు అంకం రాజు,ఆరన మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్లు, వీరవనేని రాధిక బాబి,మట్టా ప్రసాద్, షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, కో ఆప్షన్ సభ్యులు ఆయూబ్‌పాషా, వర్సతనేని రవి, పాల్గొన్నారు.

## ఒగ్గు దశ దిన కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే

సత్తుపల్లి, జూన్ 29, (ప్రభాతవార్త):

సత్తుపల్లి మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన ఒగ్గు ఉమా మహేశ్వరరెడ్డి దశ దిన కర్మ గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఉమా మహేశ్వరరెడ్డి చిత్ర పటానికి పూల మాలలు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వీరితో పాటు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, జెడ్పీటీసీ కె. రామారావు, గంగారం, నారాయణపురం, కొత్తూరు సర్పంచ్ మంద పాటి శ్రీనివాసరెడ్డి, బేతిరెడ్డి రంగారెడ్డి, ఒగ్గు విజయలక్ష్మి శ్రీనివాసరెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు ఎస్. హరికృష్ణారెడ్డి, దేశిరెడ్డి కృష్ణారెడ్డి, కౌన్సిలర్ మట్టా ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షులు గాయం రాంబాబు, కొత్తూరు ఉప సర్పంచ్ పెద్దిరెడ్డి పురుషోత్తం, ఒగ్గు జగ్గారెడ్డి, పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి పోరాటాలే పరిష్కార మార్గం



తల్లాడ, జూన్ 29 (ప్రభాతవార్త)

భారతదేశ సమస్యల పరిష్కారం కోసమే పోరాటాలే పరిష్కార మార్గం అని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐకెఎస్) ఖమ్మం జిల్లా నాయకులు కొండే వెంకటేశ్వర్లు అన్నారు. ఏఐకెఎస్ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా గురువారం మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ గుత్తా పెట్టుబడీదారీ దోపిడిని, సామ్రాజ్యవాద దోపిడిని అంతమొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజరత్నం, రావేలు, పుల్లమ్మ, మరియమ్మ, జాని తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



తల్లాడ, జూన్ 29 (ప్రభాతవార్త)

తల్లాడ మండలంలో గురువారం త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ వేడుకలను ముస్లిం సోదర సోదరీమణులు ఘనంగా జరుపుకున్నారు. తల్లాడ, మల్లారం, నారాయణపురం, అన్నారుగూడెం, కొత్త వెంకటగిరి, బిల్లుపాడు, నూతనకల్, మిట్టపల్లి, రంగం బంజర్, కుర్నవల్లి, కలకొడిమ గ్రామాల్లో మసీదుల వద్ద, ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## ఖమ్మం ప్రజా గర్జన సభను విజయవంతం చేయండి

పెనుబల్లి రూరల్, జూన్ 29,(ప్రభాతవార్త):

జూలై 2న ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న ప్రజా గర్జన సభను జయప్రదం చేయాలని మాజీ ఆత్మ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ జిల్లా నాయకులు నున్నా రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సభకు ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధీ, తెలంగాణ ఇంచార్జి మాణిక్ రాక్రే , రేణుకా చౌదరిలు హాజరు కానున్నట్లు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి రాజకీయ సమాది కట్టాలని ఆయన పిలుపునిచ్చారు.




## మాజీ మంత్రి సంభానిను కలిసిన పొంగులేటి వర్గీయులు



కల్లూరు, జూన్ 29, (ప్రభాతవార్త)

కల్లూరు మండలం రామకృష్ణాపురం గ్రామంలోని సంభాని క్యాంప్ కార్యాలయం నందు మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్‌ని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచన మేరకు మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, కొండూరు సుధాకర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జరిగిన సమావేశంలో మాజీ మంత్రి సంభాని మాట్లాడుతూ జులై 2వ తేదీన ఖమ్మంలో జరిగే తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయాలని, ఇక ముందు సత్తుపల్లి నియోజకవర్గంలో అందరం కలిసికట్టుగా పనిచేసి, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పిసిసి అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఐదు మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్, ఏకాదశి వేడుకలు





కల్లూరు, జూన్ 29, (ప్రభాతవార్త)

బక్రీద్ పండుగను పురస్కరించుకుని గురువారం కల్లూరు మండల పరిధిలోని ఈద్గా వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌లు వేర్వేరుగా ఈద్గా వద్దకు చేరుకుని ప్రార్థనలు అనంతరం ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హిందువులు దేవాలయాలలో తొలి ఏకాదశి పండుగ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆషాఢ మాస ఏకాదశి తొలి ఏకాదశిగా జరుపుకుంటారు. మహిళలు ఉపవాసంగా ఉండి తెల్లవారుజాము నుండి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కల్లూరు, పేరువంచ, ముచ్చవరం, చిన్నకోరుకొండి, పెద్ద కోరుకొండి తదితర గ్రామాల్లోని దేవాలయాల్లో మహిళలు తెల్లవారుజాము నుంచే దేవాలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రసాదాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే షాదీఖానా



కల్లూరు, జూన్ 29, (ప్రభాతవార్త)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కల్లూ రులో ముస్లిం కుటుం బాలకు షాదీఖానా అందుబాటులోకి తెస్తానని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హామి ఇచ్చారు. బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం కల్లూరు మేజర్ పంచాయితీలోని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన పాల్గొని ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టపల్లికి పోటెత్తిన భక్తులు



మఠంపల్లి జూన్ 29 (ప్రభాతవార్త)

తొలి ఏకాదశి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి గురువారం భక్తులుపోటెత్తారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ఉదయాన్నే ఆలయానికి చేరుకొని కృష్ణానదిలో పవిత్ర స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పాలకవర్గం వారు క్యూలైన్ల ఏర్పాటు, దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తొలి ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో ఉదయం ప్రాతఃకాలార్చన, స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తొలి ఏకాదశిని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పాలక వర్గం వారు ఆయనకు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం గ్రామంలో స్వామివారి గరుడ వాహనసేవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, గుండా కొండల్‌రెడ్డి, చల్లా ప్రకాశ్, కామేశ్వరమ్మ, గోలి శ్రీనివాస్, తూమాటి శ్రీనివాసాచార్యులు, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరామ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా కందికట్ల మాధవి

మోత్కూరు, (ప్రభాతవార్త) :



మదర్‌డెయిరీ ఆధ్వర్యంలో నడుస్తున్న పాలడుగు గ్రామంలో రెండు పాల సంఘ కేంద్రాలు వుండగా గురువారం కొత్తగూడెం శ్రీరామ పాల ఉత్పత్తిదారుల సంఘ ఎలక్షన్ నిర్వహించగా సభ్యులందరికీ ఏకగ్రీవ తీర్మానంతో కందికట్ల మాధవిని చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఇందులో డైరెక్టర్లుగా ముక్కెర్ల మహేష్, దడిపెల్లి వెంకన్న, యాస మాధవి, వెండి నర్సిహ్మ, సింగిరెడ్డి శంకర్‌రెడ్డి, పులగం వెంకట్‌రెడ్డి, బర్ల కిరణ్‌రెడ్డి, సబ్బు నర్సయ్యలతో పాటు సర్పంచ్ మర్రిపెల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, రైతు కో.ఆర్డినేటర్ సింగిరెడ్డి నర్సిహ్మారెడ్డి, ముక్కముల వీరయ్య, వల్లపు సైదులు, దొనకొండ, తదితరులు పాల్గొన్నారు.

## సాయిచంద్ అకాల మృతి సమాజానికి తీరని లోటు



మోత్కూరు, (ప్రభాతవార్త) :

తెలంగాణ ప్రజా గాయకుడు, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బహుజన బిడ్డ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్ అకాల మృతి తెలంగాణ సమాజానికి తీరని లోటని బీసీ రిజర్వేషన్ సాధన సమితి (బీఆర్‌ఎస్‌ఎస్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మోత్కూరులో సాయిచంద్ అకాల మృతిపట్ల సంతాపం వ్యక్తం చేశారు. సాయిచంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ .. తెలంగాణ మలిదశలో ఉద్యమంలో ఉద్యమమే ఊపిరిగా ఆటపాటలతో తన గళాన్ని విప్పి తెలంగాణ సమాజానికే కాకుండా బాహ్య ప్రపంచానికే తెలియజేశారని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమమే ఊపిరిగా భావించి రాతి బొమ్మలోనా కొలువైన శివుడా అంటూ రాష్ట్ర సాధనకు ప్రాణ త్యాగం చేసిన అమరులపై అనుసరించి తన పాటను తెలంగాణ ప్రజలను నేటికీ ఆలోచింపజేస్తున్నాయని అన్నారు. రాష్ట్ర సాధనకు నిరంతరం శ్రమించిన సాయి చంద్ సేవలను చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లెంకల వేణు, బీసీ సంఘం నాయకులు లాధినేని సోమేష్, కే.జనార్ధన్, తొంట నరేష్, మల్లేష్‌రాజ్, నర్సింహ్మా, స్వామి, తదితరులు

## ఘనంగా బక్రీద్, తొలి ఏకాదశి వేడుకలు



నేలకొండపల్లి, జూన్ 29 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో గురువారం ముస్లీమ్ సోదరులు బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి, బోదులబండ గ్రామాలలోని ఈద్గా వద్ద ముస్లీమ్ సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. పరస్పర ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే, హిందువులకు అత్యంత పవిత్రమైన తొలి ఏకాదశి పర్వదినం కూడా గురువారం రావడంతో ఉదయాన్నే భక్తులు స్థానిక దేవాలయాలకు వెళ్ళి పూజలు చేసారు. తొలి ఏకాదశి, బక్రీదు పండుగలు ఒకేరోజు రావడంతో గ్రామాలలో ముస్లీమ్‌లు, హిందువులతో పండుగల సందడి వాతావరణం నెలకొంది.

## త్యాగం దాన గుణానికి ప్రతీక బక్రీద్ -శాసనమండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి



మిర్యాలగూడ క్రైం, జూన్ 29 (ప్రభాతవార్త)

త్యాగం దాన గుణాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావులు అన్నారు. గురువారం బక్రీద్ పండుగ పురస్కరించుకొని మస్జీద్ కమిటి అధ్యక్షులు పాషా ఇంటికి వెళ్లిన వారు అయనకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు



మాట్లాడుతూ హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ దానగుణం, సహాయం త్యాగం వంటి సుగుణాలను ప్రతిబింబింపజేస్తుందని పేర్కొన్నారు. అనంతరం పాషా బాయి ఫౌండేషన్ తరుపున విద్యార్థులకు జ్యూట్ బ్యాగులు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ మోసిన్‌అలీ, మాజీద్, సలీం, ఇలియాస్, రియాజ్, మస్జీద్ కమిటి బాబా, కుర్బాన్‌అలీ, సర్వర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబానికి కందాళ ఆర్ధిక సహాయం



నేలకొండపల్లి, జూన్ 29 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం శాసనసభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి విజయమ్మ విస్తృతంగా పర్యటించారు. ఇటీవల నేలకొండపల్లి, సదాశివపురం అనాసాగరం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కొరట్లగూడెం, అమ్మగూడెం, రాజేశ్వరపురం, శంకరగిరితండా, చెన్నారం, మంగ్రాజుపల్లి, బోదుబండ, తిరుమలాపురం, పైనంపల్లి, బైరవునిపల్లి, కొత్తకొత్తూరు, నాచేపల్లి, మంగాపురంతండా గ్రామాలలో అనారోగ్యంతో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఆమె పరామర్శించారు. మృతుల కుటుంబానికి గాను ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను ఆమె అందచేసారు. అనంతరం, మూటాపురం గ్రామ బిఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు బెల్లం పుల్లయ్య మనుమడి అన్నప్రాసన వేడుకలను పురస్కరించుకుని మల్లెపల్లిలోని బికేఆర్ ఫంక్షన్‌హాల్ నందు జరిగిన వేడుకలకు ఆమె హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, పేరాల గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకలకు హాజరైన మాజీ మంత్రి తుమ్మల



నేలకొండపల్లి, జూన్ 29 (ప్రభాతవార్త):

మూటాపురం గ్రామ బిఆర్ఎస్ కమిటీ అధ్యక్షుడు బెల్లం పుల్లయ్య మనుమడి అన్నప్రాసన వేడుకలను పురస్కరించుకుని గురువారం మల్లెపల్లిలోని బికేఆర్ ఫంక్షన్‌హాల్ నందు జరిగిన వేడుకలకు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు సాధు రమేష్‌రెడ్డి, బండి జగదీష్, జూకూరి గోపాలరావు, మండల బిఆర్ఎస్ నాయకులు వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, మైసా శంకర్, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, కాసాని నాగేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, కడియాల నరేష్, యడవల్లి సైదులు, చౌకం వెంకటేశ్వర్లు, సూరపనేని రామకృష్ణ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టపల్లి దేవస్థాన అన్నదానానికి రూ.లక్ష విరాళం



మఠంపల్లి జూన్ 29 (ప్రభాతవార్త)

తొలి ఏకాదశి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని అఖండ సినీ నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి దంపతులు గురువారం స్వామివారిని దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పాలకవర్గంవారు వారికి ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రవీందర్‌రెడ్డి దంపతులను శేష వస్త్రాలతో ఘనంగా సత్కరించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి తమ వంతుగా రూ.లక్ష విరాళాన్ని ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, గుండా కొండల్‌రెడ్డి, చల్లా ప్రకాశ్, ఏసిరెడ్డి కామేశ్వరమ్మ, గోలి శ్రీనివాస్, తూమాటి శ్రీనివాసచార్యులు, దేవాలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో జిల్లా ఎస్పీ డా.వినీత్





భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ .జీ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఎస్పీ దంపతులకు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో ఎస్పీకు వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించి శ్రీస్వామి వారి మెమోంటోను బహూకరించారు. అదేవిధంగా శ్రీస్వామి వారి ప్రసాదం, కళ్యాణ అక్షతలు వితరణ గావించారు.



## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## తెలంగాణ ఉద్యమగానం మూగబోయింది

-సాయిచంద్‌కు నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు

ఖమ్మం, ప్రభాతవార్త

: తెలంగాణ ఉద్యమ కళాకారుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ హఠాన్మరణంతో ఉద్యమగానం మూగబోయింది. బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణచైతన్య అన్నారు. ఖమ్మం నగరంలోని గట్టయ్యసెంటర్‌లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ తాతా మధు, వైరా ఎమ్మెల్యే రాములు నాయక్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య సాయిచంద్ ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ హైదరాబాద్‌లో బుధవారం సాయిచంద్ గుండెపోటుతో మరణిచడం బాధకరమన్నారు. విద్యార్థి దశ నుంచే సాయిచంద్ ఉద్యమంలో భాగమయ్యారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర కల సాకారం చేసుకునేందుకు తన వంతుగా గళమెత్తి ప్రజల్ని చైతన్యం చేశారని తెలిపారు.



## పూర్వ విద్యార్థుల కృషితో అపూర్వ పాఠశాల నిర్మాణం



-అక్షరాల నేర్పిన పాఠశాల పునఃనిర్మాణానికి పూనుకున్న పూర్వ విద్యార్థులు

-దుమ్ముగూడెంలో సీఎస్ఐ పాఠశాల నూతన పాఠశాల భవనాన్ని నిర్మించిన పూర్వవిద్యార్థులు

-జూలై 09న ప్రారంభానికి సిద్ధమైన పాఠశాల

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తాము చిన్ననాడు చదువుకున్న పాఠశాలను చూసి పాఠశాలను శిథిలావస్థకు చేరి నేలమట్టం అవ్వడంతో చలించిపోయిన పూర్వ విద్యార్థులు చెయ్యి .. చెయ్యి కలిపి పాఠశాలకు నూతన భవనం నిర్మించాలనే సంకల్పంతో తొలి అడుగును వేసి భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు. వివరాలలోకి వెళితే ... దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న సీఎస్ఐ పాఠశాల పూర్తిగా శిథిలమై విద్యార్థులకు నిలువ నీడ లేని పరిస్థితిలో అక్కడ విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులు దుమ్ముగూడెం హై స్కూల్‌లోని ఒక గదిలో తాత్కాలికంగా విద్యనభ్యసిస్తూ ఉండటాన్ని చూసిన పూర్వ విద్యార్థులు కొర్రపాటి సూర్యప్రకాషరావు (రాము), యమాని, శణ్ముఖరావు, ఎం.డీ.జానిపాషా, భాగ్యలక్ష్మిలు తాము చదివిన పాఠశాలను పునఃనిర్మించాలని సంకల్పించారు. 1985వ సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న ఆ పూర్వ విద్యార్థులు సీఎస్ఐ పాఠశాల ఆవరణాన్ని శుభ్రం చేసి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి తమతో పాటు చదువుకున్న పూర్వ విద్యార్థులు సీఎస్ఐ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల అందరిని సంప్రదించి వారి సహాయ సహకారాలు తీసుకుని సుమారు రూ.10లక్షల వ్యయంతో పాఠశాలను నూతన భవనాన్ని నిర్మించారు. అట్టి భవనం జూలై 09వ తేదీన ప్రారంభించడానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థానాలకు ఎదిగారు. గత 60,70 సంవత్సరాల క్రితమే సీఎస్ఐ ప్రాథమిక పాఠశాల దుమ్ముగూడెం గ్రామంలో ఉంది. కాలక్రమేణా పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకరంగా మారిన ఈ సమయంలో పూర్వ విద్యార్థులు చూపిన చొరవ ఆదర్శంగా నిలిచింది. పూర్వ విద్యార్థులచే నిర్మించబడిన ఈ పాఠశాల అపూర్వ పాఠశాలగా గుర్తింపు పొందనుంది. ఎంతో మంది పూర్వ విద్యార్థులకు చైతన్యాన్ని తీసుకువచ్చి తాము చదివిన పాఠశాలలో మౌళిక వసతులు కానీ, విద్యార్థులకు సౌకర్యం కలిగించే అభివృద్ధి పనులకు గాని, విద్యార్థులకు విద్యనభ్యసించేందుకు ఉపయోగ పడే పరికరాలు కానీ, పుస్తకాలు కానీ ఇచ్చేందుకు ఎంతో దోహదం కలిగిస్తాయి. పాఠశాలలో కూర్చొని చదువుకునేందుకు నిలువ నీడ లేక ఉన్న సీఎస్ఐ పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఈ పాఠశాలను నిర్మించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. వీరిని ఆదర్శంగా తీసుకుని తాము చదువుకున్న పాఠశాలకు గానీ, గ్రామానికి గానీ మంచిని చేయాలనే సంకల్పం అందరిలో కలుగుతుందని ఆశిద్దాం.

### -దాతలు సహకరించాలి

దుమ్ముగూడెం గ్రామంలో శిథిలావస్థమైన సీఎస్ఐ పాఠశాలను పునఃనిర్మించడానికి నూతన భవన నిర్మాణానికి సుమారు రూ.10లక్షలు ఖర్చు పెట్టామని, పూర్వ విద్యార్థులు, సహకారంతో ఇప్పటి వరకు సుమారు రూ.7లక్షలు అందాయని, ఇంకా రూ.3లక్షల వరకు అందాల్సి ఉందని,అందుకు మనస్సున్న దాతలు సహకరించాలని ఈ నిర్మాణానికి పూనుకున్న పూర్వ విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. వివరాలకు యామని షణ్ముకరావు 772002288 నెంబర్‌కు దాతలు సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్

- మాజీ ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం మున్సిపాలిటీ, జూన్ 29 - ప్రభాతవార్త:

త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం పట్టణ పరిధిలోని బోడగుట్ట, రుద్రంపూర్ ఈద్గా, మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకు అతీతంగా జరుపుకోవడం హర్షనీయమని అన్నారు. రాగద్వేశాలు విడనాడి ప్రతీ ఒక్కరు సామరస్య భావాలతో కలిసిమెలిసి జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, నయీం ఖురకేషి, ఇర్ఫాన్, రజాక్, ముక్తియార్, జాహెద్, షాబుద్దీన్, షకీల్, వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య పాల్గొన్నారు.

## ప్రజా పోరాటాల ఫలితమే పోడు పట్టాలు

-ఫారెస్ట్ నిర్బంధాలు ఆపాలి

చర్ల ప్రభాతవార్త:



స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో నూప పోతయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా పేద ఆదివాసీ గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పోడు పట్టాలు రావటానికి భూమిపై హక్కులు రావటానికి ఎన్నో ప్రజా పోరాటాలు నిర్వహించడం వల్లనే సాధ్యమైందని అన్నారు. ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న పోడు భూములకు పట్టాలు ఇచ్చిన వాటిలోకి, ఈనెల 30న పట్టాలి ఇచ్చే వాటిలోకి గిరిజన పోడు రైతులను దున్నడానికి ఎల్లవద్దని గిరిజన పోడు రైతులను నిర్బంధించడం దుర్మార్గమైన చర్య అని, దీని ఫారెస్ట్ అధికారులు ఆపాలని, లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, సహాయ కార్యదర్శి కొంగూరి రాము, మాజీ ఎంపీటీసీ తెల్లం లక్ష్మీనారాయణ, సభ్యులు నూప రాము, కొమరం చిన వెంకటేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.